అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 20 అక్టోబర్ 2022 | పేజీలు : 04


# ఒకే పర్మిట్.. మూడుసార్లు రవాణా..!

## - కనీవిని ఎరుగని చౌర్యం.. అధికారుల పనితీరుకిదే నిదర్శనం..!



గుడిబండ మండలంలో ఓ క్వారీలో యదేచ్ఛగా సాగుతున్న తవ్వకాలు

- ప్రభుత్వ ఆదాయానికి గండి - అరకొరగా అధికారుల తనిఖీలు
- యదేచ్ఛగా గ్రానైట్ అక్రమ రవాణా
- కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లోనే అధికం

**మడకశిర టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

మడకశిర నియోజకవర్గంలో గుడిబండ, రొళ్ల, అగళి మండలాలలో గ్రానైట్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాలను సైతం పక్కన పెడుతుండడం చూస్తే ప్రత్యక్షంగా ప్రోత్సహిస్తున్నారనే విషయం అర్థమవుతోంది. ఎవరెవరికి ఎంత ముట్టజెప్పాలో తెలిసిన అక్రమార్కులు, నకిలీ పర్మిట్లతో దందా సాగిస్తున్నారు. అధికారులు చుట్టపు చూపు పర్యవేక్షణతో సరిపెడుతుండటం వల్లప్రభుత్వ ఆదాయానికి కోట్లాది రూపాయలు గండి కొడుతున్నారు. దొరికితే దొంగ.. లేదంటే దొర అన్న చందంగా ఉంది గ్రానైట్ ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారుల తీరు. గనుల శాఖ అధికారుల అరకొర తనిఖీలతో గ్రానైట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమాలు సాగిస్తున్నారు. కొందరు ఒక పర్మిట్ తీసి రెండు మూడు సార్లు గ్రానైట్ బ్లాకులను అక్రమ రవాణా చేస్తున్నారు.



ఈట్టచి పరికరాలతో గ్రానైట్ బండను తరలిస్తున్న దృశ్యం

**జరుగుతున్నది ఇదీ..! :** లీజు దారులు కనీసం తవ్విన తర్వాత ఆన్‌లైన్‌లో పర్మిట్ల (ట్రాన్సిట్)కు దరఖాస్తు చేసుకుంటున్నారు. అది కూడా తక్కువ ఖనిజానికి అనుమతి కోరుతూ క్వారీలో ఎలాంటి పరిశీలన లేకుండానే అధికారులు పర్మిట్లు జారీ చేస్తున్నారు. దీంతో ఇష్టానుసారంగా ఖనిజాన్ని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మడకశిర నియోజకవర్గంలో ప్రధానంగా కర్ణాటక సరిహద్దుల్లోని అగళి, రొళ్ల, గుడిబండ, మండలాల నుంచి గ్రానైట్ లారీలల్లో అక్రమంగా పెద్ద ఎత్తున కర్ణాటకకు తరలిపోతుంది. సరిహద్దుల్లో క్వారీలు ఉన్నవారు గ్రానైట్ బ్లాకులకు తక్కువ పరిమిట్లు తీసుకొని అధికంగా కర్ణాటకకు తరలిస్తున్నారు. ఇక్కడ అధికారుల నుంచి ఎలాంటి నిఘా లేక పోవడంతో అక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా గుడిబండ మండలంలో 2 క్వారీలలో గ్రానైట్ తవ్వకాలు చేసి ప్రకృతి సంపదను ఖనిజాలను అక్రమంగా వెలికి తీసి రాత్రికి రాత్రి కర్ణాటక తరలిస్తున్నారు.

**అధికారులకు మామూళ్లు.. :**

గ్రానైట్ అక్రమ రవాణా ఇతరాత్ర వ్యవహారాలను అడ్డుకోవాల్సిన మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు మిన్న కుంటున్నారు. భారీ ఎత్తున మామూళ్లు ముట్టడమే ఇందుకు కారణం అన్న ఆరోపణలున్నాయి. మైనింగ్ అధికారులు రెవెన్యూ, పోలీస్‌అధికారులకు నెలకోసారి కమిషన్‌లను గ్రానైట్‌క్వారీ నిర్వహకులు ముటచెపుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా రాంగ్ రూట్‌లో అక్రమంగా తరలిపోతున్న గ్రానైట్‌పై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# ఇక్కడ జీవానందరెడ్డి.. అక్కడ జికె కృష్ణమూర్తి



పెరుమాళ్ల జీవానందరెడ్డి



జికె.కృష్ణమూర్తి

- వారి సేవా కార్యక్రమాలకు అడ్డంకులు
- వారి రాజకీయ ఎదుగుదలకు బ్రేకులు
- అధికార పార్టీ నేతల చర్యలే కారణమా..!

**అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లాలోని గుంతకల్లు, కళ్యాణదుర్గం శాసనసభ నియోజకవర్గాల్లో ఇద్దరు నేతల సామాజిక సేవా కార్యక్రమాలకు బ్రేకులు పడుతున్నాయి. వివిధ రూపాల్లో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మేలు చేస్తుంటే అడ్డంకులు సృష్టించడం ఎంత వరకు సబబు. రాజకీయంగా ఎదుగుతారన్న కారణంతో ఆ ఇద్దరి నేతలకు అడ్డంకులు సృష్టిస్తున్నట్లు అర్థం అవుతోంది. ఆ ఇద్దరు ఎవరో కాదు గుంతకల్లు నియోజకవర్గంలో పిజెఆర్ సోషియల్ సర్వీస్ ట్రస్టు అధ్యక్షులు పెరుమాళ్ల జీవానందరెడ్డి ఒకరైతే, పారిశ్రామిక వేత్త బెస్తరపల్లి జికె.కృష్ణమూర్తి మరొకరు. పిజెఆర్ సోషల్‌సర్వీస్ ట్రస్టు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పామిడి కేంద్రంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. గుళ్లకు, గోపురాలకు ఇతోదికంగా విరాళాలు ఇవ్వడమే కాకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి వైద్య ఖర్చుల కింద సహాయం అందిస్తున్నారు. అంబులెన్స్‌ను నెలకొల్పి పామిడి, గుత్తి తదితర ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. పామిడి, గుత్తి తదితర ప్రాంతాల్లో ఆసుపత్రిలో ఉచితంగా రోగులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ విధంగా వివిధ రూపాల్లో పెరుమాళ్ల జీవానందరెడ్డి నేతృత్వంలో సామాజిక సేవా కార్యక్రమాలు గుంతకల్లు నియోజకవర్గంలో అందిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలో ఆయన సేవా కార్యక్రమాలకు అడ్డంకులు పడుతున్నాయి. గుత్తి పట్టణంలో మంచినీటి ఎద్దడి ఏర్పడితే అక్కడ మంచి నీరు సరఫరా చేయకుండా అడ్డంకులు సృష్టించారు. మీరు చేసే మంచి నీరు సరిగా లేదని సాకులు చెబుతూ స్థానిక కొందరు వైసీపీ నేతలు మంచి నీరు సరఫరా చేయకుండా అడ్డంకులు సృష్టించడంతో అడ్డుపుల్లపడింది. పెరుమాళ్ల జీవానందరెడ్డి స్వయంగా గుత్తిలోని పలు కాలనీల్లో స్వయంగా పర్యటిస్తే తమకు మంచినీటి ఎద్దడి ఉందని సహాయం చేసి ఆదుకోవాలని స్థానికంగా ప్రజలు పెరుమాళ్ల జీవానందరెడ్డిని కోరడం గమనార్హం. ఇదే విధంగా గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట పెరుమాళ్ల జీవానందరెడ్డి నేతృత్వంలోని పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వారు రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని తలంచారు. రెండు మూడు రోజులు అన్నదానం చేశారో లేదో.. స్థానిక వైసీపీ నాయకులు ఏదో ఒక కారణం చెప్పి అన్నదానాన్ని నిలుపుదల చేశారు. ఈ పరిస్థితుల్లో పలు సార్లు మున్సిపల్ అధికారులకు, ఇతర అధికారులకు పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వారు అన్నదాన కార్యక్రమానికి అనుమతి వ్వాలని కోరినప్పటికీ ఫలితం లేదు. ఈ విధంగా గుంతకల్లు నియోజకవర్గంలో పెరుమాళ్ల జీవానందరెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జీవానందరెడ్డి వచ్చే ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేయాలని సీటు ఆశిస్తున్నాడు. పార్టీ అధినేతచంద్రబాబునాయుడు టికెట్టు ఇస్తే తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని జీవానందరెడ్డి ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా పారిశ్రామిక వేత్త బెస్తరపల్లి జికె.కృష్ణమూర్తి కూడా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అదే విధంగా కనిపిస్తోంది. కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామానికి చెందిన పారిశ్రామిక వేత్త జికె.కృష్ణమూర్తి ఆర్థికంగా ఎదిగాడు. బెంగుళూరు తదితర ప్రాంతాల్లో పరిశ్రమలు ఉన్నాయి. గత కొద్ది కాలంగా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు బెస్తరపల్లి కృష్ణమూర్తిఎక్కువ చేశాడు. గుళ్ల గోపురాలకు, ఇతర ప్రార్థనా మందిరాలకు ఆర్థిక సాయం అందిస్తున్నాడు. ఉదాహరణకు కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలోని అక్కమ్మగార్ల కొండపైకిమెట్ల ద్వారా ఎక్కే విదంగా నూతనంగా మెట్లు నిర్మిస్తున్నారు. వీటి నిర్మాణం కసం భారీ ఎత్తున నిధులు వెచ్చిస్తున్నాడు. ఈ విధంగా దేవాలయాల అభ్యున్నతికి పాటుపడటంతోపాటు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో విద్య, వైద్య తదితర సౌకర్యాలు కల్పించేందుకు కృష్ణమూర్తి తమవంతు కృషి చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఇటీవల బెస్తరపల్లి జికె.కృష్ణమూర్తి పుట్టిన రోజును పురస్కరించుకునినాయన అభిమానులు కళ్యాణదుర్గం పట్టణంలో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశ్శారు. ఆ ఫ్లెక్సీలన్నింటినీ రాత్రికి రా త్రే విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి ఫ్లెక్సీలన్నీ తొలగించారు. అదే విధంగా కళ్యాణదుర్గంలోని టి సర్కిల్‌లో కృష్ణమూర్తి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేయాలని అభిమానులు ప్రయత్నిస్తే ఓ పోలీసు అధికారి అక్కడికి వచ్చి బర్త్‌డే వేడుకలు జరగకుండా అడ్డుకున్నట్లు సమాచారం. కళ్యాణదుర్గంలో రాత్రికి రా త్రే ఫ్లెక్సీలు తొలగించడం, ఓ పోలీసు అధికారి వచ్చి బర్త్‌డే వేడుకలను అడ్డుకోవడం చూస్తే ఇక్కడ కూడా అధికార వైసీపీ నేతల చర్యలే కారణమై ఉంటాయని ఆరోపణలు వస్తున్నాయి. బెస్తరపల్లి కృష్ణమూర్తి ఈ సంఘటన జరిగిన వెంటనే మరుసటి రోజు బెస్తరపల్లికి వచ్చి తన అభిమానులను కలుసుకున్నాడు. అదే రోజు కళ్యాణదుర్గంకు వచ్చి విలేకర్లతో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కళ్యాణదుర్గం నుంచి పోటీ చేస్తానని, రాబోయే ఆరు నెలల్లో ఏ పార్టీ తరుపునపోటీ చేస్తానో చెబుతానని, రాజకీయాల్లోకి వచ్చి సేవా కార్యక్రమాలు ముమ్మరం చేస్తానని కృష్ణమూర్తి చెప్పడం రాజకీయ అరంగేట్రం చేసినట్లైంది. అయితే పారిశ్రామిక వేత్త కృష్ణమూర్తి వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ తరుపున పోటీ చేస్తాడన్నది సస్పెన్షన్ కొనసాగుతోంది. బెస్తరపల్లి జికె.కృష్ణమూర్తి టీడీపీ తరుపున పోటీ చేస్తాడా..? లేక వైసీపీ తరుపున పోటీ చేస్తారా.. లేక ఇతర ఏ పార్టీ అన్నది తెలియాల్సి ఉంది. ఇటీపిలో ఇప్పటికే ఇద్దరు అభ్యర్థులు ఉంటే వైసీపీలో కూడా అభ్యర్థులు ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో కళ్యాణదుర్గం నుంచి పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని బెస్తరపల్లి జికె.కృష్ణమూర్తి ఉన్నారు. వీరి భవితల్యం.. భవిష్యత్తులో తేలనుంది. అయితే ఇటు గుంతకల్లు నియోజకవర్గంలోని.. ఇటు కళ్యాణదుర్గం నియోజకవర్గం లోనూ ఈ ఇద్దరు నేతలు వివిధ రీతుల్లో సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా చేసేందుకు వీలుగా ఎవరూ అడ్డంకులు సృష్టించకుంటే స్థానిక ప్రజలకు మేలు జరుగుతుంది. వీరి సేవా కార్యక్రమాలకు అడ్డంకులు సృష్టించకుండా సేవా కార్యక్రమాలు కొనసాగే విధంగా జిల్లా అధికారులు తగిన రీతిలో ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉంది.

# సంక్షేమ పథకాల రథసారధి సీఎం జగన్



గడప గడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు

**డి.హిరేహాళ్ అక్టోబరు 19 ప్రభాతవార్త**

సంక్షేమ పథకాల రథసారతి మన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని దేశంలోనే మేధావులతో మన్ననలు పొందుతున్న వ్యక్తిగా గుర్తింపు పొందుతున్నారని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం డి.హిరేహాళ్ మండలం కేంద్రంలో ఆయన సర్పంచు లక్ష్మిదేవి, ఎంపీటీసీ సభ్యులు, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి బోజరాజునాయక్ ఆ పార్టీ శ్రేణులతో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నవరత్నాలతో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందేలా అమలు పరిచిన ఘనత మన నాయకుడికే దక్కుతుందని ఆయన చెప్పారు. సంక్షేమ పథకాలు లబ్ది దారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని ప్రతి కుటుంబంకు ప్రభుత్వం ఎంత లబ్ది చేకూరిందో అన్న విషయాలను గడప గడపకు వివరిస్తు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబందించిన కర పత్రాలను పంపిణీ చేశారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.20 లక్షల నిధులతో ఆయా వార్డుల్లో మురికి కాలువలు, తాగునీటి పథకాలు, సిసి రోడ్లు లాంటి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం సిఎం జగనన్న నిరంతరం శ్రమిస్తూ మీ వెంట ఉంటూ మమ్మల్ని నిరంతరం మీతో నడిపిస్తున్నారని ఇది గుర్తించి మీరు మరోసారి జగనన్నకు మీరు మరోసారి అండగా నిలిచి మమ్మలందరని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహాశిల్దారు శుభ్రమణ్యప్రసాద్, ఇన్‌ఛార్చ్ ఎంపీడీఓ భాస్కర్‌బాబు, డిప్యూటి తహాశిల్దారు బసవకుమార్, కార్యదర్శి ఎస్‌వి రమణ, సర్పంచులు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్ యాదవ్, విద్యాకమిటి ఛైర్మెన్ తొండ వెంకటేశులు, వైకాపా నాయకులు సింగాడి జగదీష్, వలి, రాళ్ళ తిమ్మారెడ్డి, సింగాడి మంజునాథ, వన్నూరప్ప, ఖాశీంపీరా, శివారెడ్డి, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రజాబలంతోనే పాలనలో ముందడుగు

గ్రామంలో ప్రజలతో మాట్లాడుతున్నఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



**బత్తలపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ప్రజల ఇచ్చిన బలంతోనే వైకాపా పాలన సువర్ణాధ్యాయంగా ముందుకు సాగిపోతోందని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఈదుల ముష్టూరు గ్రామంలో సర్పంచు గోపాల్, ఎంపిటిసి సభ్యురాలు రేణుకల ఆధ్వర్యంలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ గ్రామంలోని కాలనీలలో తిరుగుతూ ప్రతి ఇంటివద్ద ఆగుతూ వారి సంక్షేమాన్ని అడుగుతూ వారికి ప్రభుత్వం నుండి అందిన లబ్ధిని వివరించే కరపత్రాలు అందజేస్తూ ముందుకు కదిలారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు అవసరమైన పథకాలను రచిస్తూ, వాటిని అమలు పరుస్తూ అన్ని పార్టీల వారికి సంక్షేమ ఫలాలు అందించేందుకు వాలంటీర్ వ్యవస్థను తీసుకవచ్చి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షాలకు ప్రశ్నించే అవకాశం లేకుండా చేస్తున్నారన్నారు. సచివాలయ సిబ్బంది సమయానికి కార్యాలయాలకు వచ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించినపుడే ఆ వ్యవస్థకు మంచిపేరు వస్తుందన్నారు. గ్రామంలో ఇళ్లు, చిన్నపాటి సమస్యలు ఆయన దృష్టికి రాగా వాటిని పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశించారు. గ్రామంలో సిమెంటు రోడ్లు కావాలని ప్రజలు కోరగా వాటికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అదికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటిసూర్యప్రకాష్‌బాబు, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్‌లు ఎంసి నరసింహారెడ్డి, గోల్లపల్లి రామక్రిష్ణారెడ్డి, ఎంపిపి గుర్రం వనజ, జెడ్పిటిసి సభ్యురాలు కోటిసుద, పంచాయితీరాజ్ డిఈ లోకన్న, తహాశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఓ సాయి మనోహర్, ఎస్ఐ శ్రీహర్ష, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బయపరెడ్డి, కమతం ఈశ్వరయ్య, ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంగళ్‌రెడ్డి, నరసింహారెడ్డి, గోపాల్‌రెడ్డి, మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## - సచివాలయం, ఆర్బీకేల నిర్మాణాలు వేగవంతం చేయండి - విడపనకల్లు మండలం పర్యటనలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



పాల్తూరులో నూతన సచివాలయ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు మధ్యాన్నం తరువాత అందుబాటులో ఉండటంలేదని పిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని మూడు పూటలా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయడం, ప్రతిరోజూ మధ్యాన్నం స్పందన కార్యక్రమానికి అందుబాటులో ఉండటం తప్పనిసరన్నారు. కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి బుధవారం విడపనకల్లు మండలంలోని చీకలగుర్కి, వేల్పుమడుగు, వి.కొత్తకోట, పాల్తూరు గ్రామాల్లో పర్యటించారు. వి.కొత్తకోట, పాల్తూరు-2 గ్రామ సచివాలయాలను తనిఖీ చేసిన కలెక్టర్ సిబ్బంది హాజరు పట్టిను పరిశీలించి హాజరు మెరుగుపడాలని, సర్వీసులను పెంచాలని ఆదేశించారు. అర్హులందరికీ విద్యా దీవెన అందించాలని, డ్రాప్‌అవుట్ల వివరాలు సేకరించి తిరిగి పాఠశాలలకు వెళ్లేలా చూడాలన్నారు. పాల్తూరు గ్రామంలోని నూతనంగా నిర్మిస్తున్న సచివాలయం, ఆర్‌బీకేలను పరిశీలించిన కలెక్టర్ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. భవన నిర్మాణాలకోసం కాంట్రాక్టర్లు అదనంగా ఖర్చు చేసిన 4 లక్షల రూపాయలను పంచాయతీ నిధుల ద్వారా సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. జగనన్న కాలనీను పరిశీలించిన కలెక్టర్ కాలనీలోకి పక్కనేవున్న కాలువ నీరు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. చీకలగుర్కి, వేల్పుమడుగు, వి.కొత్తకోట గ్రామాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న, మిరప, పత్తి, వేరుశెనగ పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. భారీ వర్షాలకు జరిగిన పంటనష్టం ప్రాధమిక అంచనాలు ప్రభుత్వానికి నివేదించామని, పూర్తిస్థాయి గణన చేపట్టి ప్రతి రైతుకు పరిహారం అందేలా చూస్తామని రైతులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ జె.రవీంద్ర, జెడ్పీ సీఈఓ కె.భాస్కర్‌రెడ్డి, వ్యవసాయశాఖ ఏడీ పద్మజ, డీఐపీఆర్ఓ గురుస్వామి, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహాశీల్దార్ బ్రహ్మయ్య, హౌసింగ్ డీఈ హనుమప్ప, ఏఈ అనీల్‌కుమార్, ఏఓ సునీత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్1 నుండి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

**శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నవంబర్ 1వ తేది నుండి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.బసంత్‌కుమార్ ఆదేశించారు. బుధవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధంపై ఆర్‌డిఓలు, మున్సిపల్ కమీషనర్‌లు, పరిశ్రమల శాఖ అధికారులు, కాలుష్యనియంత్రణ అధికారి, చేనేత జౌళి శాఖ ఎల్‌డిఎం, ఫ్లెక్సీ ప్రింటర్ యజమానులు తదితరులతలో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుంబిగించాలని, వచ్చే నవంబర్ నెల 1వ తేది నుండి ముఖ్యమంత్రి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్లపై నిషేధం నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఫ్లెక్సీ ప్రింటర్ల యజమానులు ఎట్టి పరిస్థితుల్లోను ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లను ప్రింట్ చేయరాదన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకొని కాటన్ క్లాత్ బ్యానర్ల తయారీని ముద్రలకు వినియోగించేలా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అవసరమైతే కాటన్ క్లాత్ బ్యానర్ల తయారీ యజమానులు శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించాలన్నారు. ఆరోగ్యశాఖ అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు శానిటేషన్‌మరియు ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శులతో సహా మున్సిపల్ కమీషనర్లు, పట్టణ ప్రాంతాల్లో అన్ని రకాల ప్లాస్టిక్ట్ బ్యానర్ల వినియోగం, రవాణ మరియు ప్రదర్శనపై నిషేధాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ఉపయోగిస్తే వారికి ప్రతి చదరపునకు రూ.100ల చొప్పున జరిమాన విధించాలన్నారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం నోటిఫికేషన్‌పై రాజకీయ ప్రతినిధులు, కార్పొరేట్ విద్యాసంస్థలు, వివాహాలు,ఇతర కార్యక్రమాల నిర్వాహకులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు కూడా ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టినా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్లను ఉపయోగించరాదని, ప్రస్తుతం ఉన్న ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు భాగ్యరేఖ, తిప్పేనాయక్, రాఘవేంద్ర, ఎపిపిసిబి ఎన్విరాన్‌మెంట్ అధికారి శంకర్‌రావు, ఎల్‌డిఎం సాయినాథ్ రెడ్డి, చేనేత జౌళి శాఖడిరమేష్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్‌బాషా, హిందూపురం మున్సిపల్ కమీషనర్‌వెంకటేశ్వర్‌రావు, ధర్మవరం మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున రావు, మడకశిర, పెనుకొండ, పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్లు, జిల్లాఫ్లెక్సీ ప్రింటింగ్ సంఘం ప్రతినిధులు, మంజునాథ్ రెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు మనప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక

**కదిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు మనప్రభుత్వం చక్కటి వేదిక అయిందని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా కదిరి మున్సిపాలిటిలోని కంచుకోట వార్డు సచివాలయ పరిధిలోని బిలాల్‌వీది, జెండామానువీదులలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే ఆధ్వర ్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికి పూలమాలు, దుశ్శాలువలతో సత్కరించారు. అనంతరం ఆయన వార్డులోని ప్రతి గడపను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేసు_్న సంక్షేమ పథకాలపై ప్రజలతో ఆరా తీశారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడ ఉన్న ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంలో వార్డు ప్రజలు సీసీ డ్రైన్‌లు పాడైపోయాయని వాటిని కొత్తగా నిర్మించాలని కోరగా వాటికి ఎస్టిమేట్స్ సిద్దం చేయాలని ఇంజనీర్‌ను ఆదేశించారు. సాదారణ పింఛన్ వస్తోందని డిఎంహెచ్ఓ పింఛన్‌కు అర్హత ఉన్నందున అతనికి వెంటనే మంజూరు చేయాలని దీంతో పాటుగా వీల్‌చైర్‌ను అందచేస్తామన్నారు. స్థలం ఉన్న ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని హౌసింగ్ ఏఈకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి కర్నల్ నిజాం, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నిసాసాదిక్, వైస్ చైర్మెన్‌లు కొమ్ముగంగాదేవి శంకర, రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఎండి ఇస్మాయిల్, మున్సిపల్ కమీషనర్ శ్రీహరిబాబు, కౌన్సిలర్లు మురళి, షాను, ఖాసీం పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానించిన వార్డు ప్రజలు

# జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంస పాలన

**- టిడిపి పొలిట్ బ్యూరో కాలవ శ్రీనివాసులు**




బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్న కాలవ

**రాయదుర్గం టౌన్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త)**

రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలన విధ్వంస కరంగా మారిందని మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కాలువ శ్రీనివాసులు మండి పడ్డారు. బుధవారం రాయడదుర్గం పట్టణంలోని 7 వవార్డులో బాదుడే.. బాదుడే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ అసమర్థత, అనుభవరాహిత్యం పేదలకు శాపాలుగా మారాయనా న్నరు. యథేచ్ఛగా పెంచిన పన్నులు, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయన్నారు. వీటి వల్ల ప్రతి కుటుంబానికి నష్టం వాటిల్లుతోందన్నారు. తాజాగా పట్టణాల్లో విధించిన చెత్త పన్నుపై ప్రజలు ముఖ్యంగా మహిళలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం

మిగతా 4లో...

## అన్ని విధాల అండగా ఉంటాం


సజ్జలకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న మారుతిరెడ్డి, సతీమణి

హిందూపురం టౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త : మారుతిరెడ్డికి పార్టీ అన్ని విధాల అండగా వుంటుందని ప్రభుత్వ ముఖ్యసలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి హామి ఇచ్చారు. హిందూపురం వైకాపా కౌన్సిలర్ మారుతిరెడ్డి న్యాయమూర్తులపై సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టారన్న అభియోగంపై సిబిఐ అధికారులు ఆయనను అరెస్ట్ చేసి జైలుకు తరలించిన విషయం తెలిసిందే. 35 రోజులు జైలులో వున్న అనంతరం బెయిల్‌పై మంగళవారం ఆయన బయటకు వచ్చారు. ఈ క్రమంలో బుధవారం తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో మారుతిరెడ్డి, ఆయన సతీమణి, రాష్ట్ర పోలీసుహౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ ఉపేంద్రారెడ్డి, తదితరులు మర్యాదపూర్వకంగా సజ్జలను కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. సజ్జలను కలిసిన వారిలో ప్రణయరెడ్డి, తదితరులు వున్నారు.

## గ్రంథాలయం తనిఖీ


గ్రంథాలయాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ

చిలమత్తూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా చిలమత్తూరు గ్రంథాలయం సెస్ బకాయిలు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి భాస్కర్‌ను కోరారు. అదేవిధంగా దేమకేతేపల్లి బిడిసి సెంటర్‌ను తనిఖీ చేశారు. చిలమత్తూరు మండలంలో 11 గ్రామ పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి బకాయిలు చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయాధికారి మల్లికార్జున పాల్గొన్నారు.

## పరిగిలో నేడు గడపగడపకు

వరిగి, అక్టోబర్ 19 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సీతారామపురంకాలనీతో పాటు పలు ప్రాంతాల్లో గురువారం జరిగే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ పాల్గొంటారని మండల కన్వీనర్ నరసింహమూర్తి తెలిపారు. గడపగడప కార్య క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## వెంకటేశ్వర కాలనీలో సమస్యలు పరిష్కరించండి- సిపిఐ -నాగార్జున


మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

రాయదుర్గం, అక్టోబర్ 19 ప్రభాతవార్త : పట్టణంలో వెంకటేశ్వర కాలనీ ఏర్పడి నప్పటి నుంచి ఇప్పటి వరకు కాలనీలో మౌళిక వసతులు కల్పించడంలో మునిసిపాలిటీ అధికారులు పూర్తి స్థాయిలో వైఫల్యం చెందారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం. నాగరాజు పేర్కొన్నారు. కాలనీలో దాదాపు 200 మంది కుటుంబాలు జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రధానంగా డ్రైనేజి సమస్య పూర్తి అధ్వాన్నంగా తయారైంది. ప్రభుతా ్వలు మారినా కాలనీ వాసుల బాధలు మాత్రం తీరలేదు. చిన్న పాటి వర్షాలకు కాలనీ బురద మయంగా మారుతోంది. దీంతో విష సర్పాలు పలు ప్రాణాంతకమైన క్రిమి కీటకాలు సంచారం మధ్య కాలనీవాసులు దుర్భర జీవితం గడుపుతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విపరీతంగా దోమలు వ్యాప్తి చెందడంతో ప్రజల జ్వరాలు డెంగ్యూ మలేరియా వ్యాధులు భారీన పడి అనారోగ్యాలకు గురి అవుతున్నారు. సంబంధిత అధికారులు, నాయకులు పట్టించుకున్న పాపాల పోలేదు. సాయంత్రం ఆరు గంటల తర్వాత బయటకు పోయే పరిస్థితి లేదు. విద్యుత్ దీపాలు కూడా సరిగ్గా వెలగడం లేదు. మనుషులకు జబ్బులు వస్తే ఆటోల్లో పోవాలంటే ఆటోల్లో రాని దుస్థితి నెలకొంది. మునిసిపాలిటీ అధికారులు, నాయకులు వెంటనే సమస్య పరిష్కారం చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని మునిసిపల్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తిప్పేస్వామి, నరసింహులు, నిరంజన్‌రెడ్డి, రామాంజి, ప్రశాంత్‌రెడ్డి, రఘు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఒక మానసిక రోగి

### - ప్రజలు జోకర్‌గా చూస్తున్నారు

### - బెలుగుప్ప ఎంపిపి, వైఎస్ఆర్‌సిపి నేతలు


మాట్లాడుతున్న ఎంపిపి

బెలుగుప్ప, అక్టోబర్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వైఎస్ఆర్‌సిపి ఎంపిపి పెద్దన్న, మండల కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఒక మానసిక రోగి అని బహిర్గ సమావేశాలు, సభలలో అతనుమాట్లాడే విధానాన్ని నిస్సంతంగా గమనిస్తూ అదిఎవరికైనా అర్థం అవుతుందని తెలిపారు. వైఎస్ఆర్ నేతల పట్ల పవన్‌కళ్యాణ్ వ్యవహారించిన తీరు చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా వైఎస్ఆర్ సిపి నాయకులు ఖండించారు. పవన్‌కళ్యాణ్‌ను ప్రజలు కూడా జోకర్‌గా చూస్తున్నారని, ఆయన నిలకడ లేని మనిషి అని, రాజకీయాలపై అవగాహన లేని వ్యక్తి అని విమర్శించారు. ఇతరులకు చెప్పు చూపించడం ద్వారా తనను తానే అవమానించినట్లుగా వ్యవహరిస్తున్నారని, సినిమాలోలాగా ఆవేశంతో ఊగిపోతున్నారు. 2019 ఎన్నికల్లో ఆయన నిల్చున్న రెండు నియోజకవర్గాల్లోప్రజలు ఓడించి ప్రజలే చెప్పుతో కొట్టినంత పని చేసిన విషయం మరిచావా అని ప్రశ్నించారు. రీల్ లైఫ్‌కి.. రియల్ లైఫ్‌కి తేడా తెలుసుకోకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. పవన్‌కళ్యాణ్ తన పార్టనర్ చంద్రబాబు చెప్పినట్లు వ్యవహరిస్తున్నారని, నిన్నటితో ఆ ముసుగు తొలిగిపోయిందని చెప్పారు. ఇన్నేళ్లుగా చంద్రబాబు చెప్పినట్లు పవన్‌కళ్యాణ్ వ్యవహరిస్తు చంద్రబాబుకు దత్తపుత్రుడు ప్యాకేజీతో ఒప్పందం కుదుర్చుకున్నారని అర్థం అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నాగవేణి, పురుషోత్తం, వైఎస్ఆర్‌సిపి నాయకులు కరుణాకర్, తిమ్మారెడ్డి, పురుషోత్తం, భారతి, తిప్పేస్వామి, నారాయణస్వామి, ఆంజినేయులు, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నికపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ అభిమానులు

బొమ్మనహాళ్, అక్టోబర్ 19 ప్రభాతవార్త
మండల పరిధిలోని పల్లు గ్రామాల్లోగల కాంగ్రెస్ అభిమానులు బుధవారం జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా మల్లికార్జున ఖర్గే ఎంపికపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో కాలం నుంచి కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే స్థాయి నుంచి రాజ్య సభ సభ్యుడిగా సేవలు అందించి కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలంగా రెండు సభలలో తన వాక్ చాతుర్యం గల వ్యక్తి పార్టీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ ఓటర్లు ఎన్నుకోవడం హర్షించ దగ్గ విషయమన్నారు. దేశ చరిత్రలోనే ఓటు ద్వారా పార్టీ అధ్యక్షున్ని ఎన్నుకోవడం ఇదే మొదటి సారి.ప్రతి సారి కాంగ్రెస్ అనుకూలమైన వ్యక్తినే ప్రతిపాదించడం, అమలు చేయడం జరిగేది. సీక్రెట్ ఓటు ద్వారా అధ్యక్షున్ని ఎన్ను కోవడం ఏ పార్టీలో కూడా నేటి వరకు జరగలేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మనహాళ్, ఉద్దేహాళ్, నేమకల్లు, కొత్తూరు దర్గాహొన్నూరు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోండి

### - తహశీల్దారు శ్రీనివాసులు

బొమ్మనహాళ్, అక్టోబర్ 19 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని వైకెపి కార్యాలయంలో బుధవారం నూతన పట్టభద్రుల ఓటరు నమోదుపై ఎంపిడిఓ షకీలాబేగం, తహశీల్దారు శ్రీనివాసులు బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. 2019 నాటికి డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని దరఖాస్తులను రెవెన్యూ కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోవారితోపాటు సచివాలయ ఉద్యోగులు, విఆర్‌ఓలు, పంచాయితీ కార్యదర్శిలు అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా బస్సులు నడపండి జడ్‌పిటీసి ప్రభావతి


అర్‌టీసి డీయంతో మాట్లాడుతున్న జడ్‌పిటీసి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 19 ప్రభాత వార్త.: మండలంలోని జడ్‌పిహైస్కూల్ విద్యార్థులకు ఇబ్బందికలుగకుండా బస్సులు నడపాలని అర్‌టీసి డీయంను కోరిన జడ్‌పిటీసి ప్రభావతి.మండలంలో వున్న జడ్‌పిహైస్కూల్‌కు పిల్లలపల్లి,గోంచిరెడ్డిపల్లి,ముప్పలకుంట గ్రామంనుండి విద్యార్థులు వస్తున్నారు విద్యార్థులకు స్కూల్ సమయం ఉదయం,సాయంత్రం 4 గంటలతర్వాత స్కూల్ వదిలే సమయంలో కాకుండా 5 గంటలపైన బస్సు వస్తున్నందున విద్యార్థిని,విద్యార్థులు స్వంత గ్రామంకు వెళ్ళాలంటే ఇబ్బందులు పడుతున్నారని వివరించారు సమస్యలు సామరస్యంగావిన్న డీయం రామచంద్ర మీరుచెప్పిన సమయంకు బస్సు వచ్చేలా చేస్తానని అన్నారు.

## రాధిక రాజ గోపాల్‌ను పరామర్శించిన టీడీపీ నేతలు


పరామర్శిస్తున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 19 ప్రభాత వార్త : మున్సిపాలిటీ పరిధిలో 21వ వార్డు తేదేపా కౌన్సిలర్ రాధిక రాజగోపాల్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని శస్త్ర చికిత్స నఅంతరం విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను టీడీపీ నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు, ఇతర పార్టీ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దొడ్డగట్ట నారాయణ, పట్టణ అధయక్షులు మురళీ, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లప్ప, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ శ్రీరాములు, పార్లమెంట్ అధికార ప్రతినిధి రామరాజు, పార్లమెంట్ కార్యదర్శి తలారి సత్తి, మాజీ డీలర్ వడ్డే నాగరాజు, మున్సిపాలిటీ, ఐటిడిపి కోఆర్డినేటర్ వేలూరు అనిల్ పరామర్శించారు.

## రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలపై చర్చించిన సీనియర్ నాయకులు


చర్చించుకుంటున్న టీడీపీ సీనియర్ నాయకులు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 19 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గం ప్రస్తుత రాజకీయ పరిస్థితులు గురించి, రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పట్టభద్రుల ఓటరు నమోదు, ప్రతి గ్రాడ్యుయేట్ ఓటుహక్కు నమోదు చేయించడానికి కార్యచరణ గురించి చర్చిస్తున్న తెలుగు దేశం పార్టీ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకుడు మోరేపల్లి మల్లికార్జున, అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు వైపి.రమేష్, పాపంపల్లి రామాంజినేయులు, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకుడు దండా వెంకటేషులు, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మల్లిపల్లి నారాయణ, కంకరమిషన్ రాజశేఖర్, విరుపాపల్లి రాధాకృష్ణ, గొర్ల గోవిందప్ప, హనుమంతరెడ్డి, ఉటంకి రామాంజినేయులు, చన్నా మల్లచౌదరి, మోరేపల్లి రాము, గౌనిమంజునాథ్‌రెడ్డి, జీడిపల్లి నాయుడు, దామోదర్, రామకృష్ణ, రజినీకాంత్ గంగిరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా టపాసులు అమ్మితే చర్యలు యస్ఐ పరశురాముడు

బ్రహ్మసముద్రం అక్టోబర్ 19 ప్రభాతవార్త, : మండలంలోని అన్ని గ్రామాలలో దుకాణాదారులు దీపావళికి పోలీసుల అనుమంతి లేకుండా టపాసులు అమ్మితే చర్యలు తప్పవని యస్ఐ పరశురాముడు ఒక ప్రత్రికా ప్రకటనలో తెలిపారు.దీపావళి పండుగలో టపాసులు కాల్చడంవల్ల ఏదైనా ప్రమాదాలు జరిగే అవకాశం వున్నందున ముందస్తు అనుమతితో టపాసులు అమ్ముకోవాలని తెలిపారు.

## ఐదు రోజుల నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వండి


డిఎస్పీతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 19 ప్రభాతవార్త : నియోజకవర్గంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై ప్రభుత్వనిర్ణయానికి వ్యతిరేకంగా ఐదు రోజుల నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని డిఎస్పీతో టీడీపీ నాయకులు మాదినేని ఉమా మహేశ్వర్‌నాయుడు, మార్కెట్‌యార్డు చైర్మన్ దొడగట్టు నారాయణ, పట్టణ కన్వీనర్ మురళీ, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ శ్రీరాములు, జిల్లా అధికార ప్రతినిధి రామరాజు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లప్ప, జిల్లా కార్యదర్శి తలారి సత్యప్ప, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి విరుపాక్షి, వడ్డే నాగరాజు, మాజీ సర్పంచు గంగన్న, కామక్కపల్లి నాగరాజు, బొమ్మన్న, హనుమంతరాయుడు, మల్లన్న, లక్ష్మన్న, ఆంజినేయులు, మున్సిపాలిటీ ఐటిడిసి కోఆర్డినేటర్ వేలూరు అనిల్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిహెచ్ఇఓ,సిహెచ్ఓ సమస్యలు పరిష్కరించండి


డిఎంఅండ్‌హెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న ఎంపిహెచ్ఇఓ, సిహెచ్ఓలు

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), అక్టోబర్ 19, ప్రభాతవార్త
జిల్లాలో ఎంపిహెచ్ఇఓ మరియు సిహెచ్ఓలుగా పని చేస్తున్న తమ సమస్యలు పరిష్కరించాలని శ్రీసత్యసాయి, అనంతపురం ఉమ్మడి జిల్లాల ఆ సంఘం నాయకులు డిఎంఅండ్‌హెచ్ఓ ఎస్.వి.కృష్ణా రెడ్డిని కోరారు. బుధవారం నూతనంగా పదవీ బాధ్యతలను స్వీకరించిన ఆయనను వారు కలుసుకొని దుశ్శాలు, పూలమాలుతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య శాఖ అన్ని రంగాలకంటేముందు వరుసలోకి రావడానికి కృషి చేయాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపిహెచ్ఇఓ, సిహెచ్ఓల సంఘం అధ్యక్షుడు కె.లక్ష్మన్న, కార్యదర్శి టి.మోహన్‌బాబు, కోశాధికారి టి.బాలాజీ రావు, రాష్ట్ర సంఘం సభ్యులు జె.రాజశేఖర్, జిల్లా సభ్యులుఎన్.మనోహర్ రెడ్డి, ఫక్రొద్దీన్, వన్నప్ప, షమీవుల్లా, జయరాం నాయక్, కె.రామాంజినేయులు, మల్లికార్జున, శివయ్య, పాల్గొన్నారు.

## అయోధ్య దామోదర్ లింగారెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్


అయోధ్య దామోదర్ లింగారెడ్డి పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వ విప్

కణేకల్లు, అక్టోబర్ 19 ప్రభాతవార్త : కణేకల్లు క్రాస్ మాజీ మున్సిపల్ కమిషనర్ అయోధ్య రామిరెడ్డి మామ, విలేకర్ ప్రదీప్‌రెడ్డి తాత, అయోధ్య విద్యాలయ కరస్పాండెంట్ ప్రభంజన్ తాత, సీనియర్ కాంట్రాక్టర్ అయోధ్య దామోదర్ లింగారెడ్డి మంగళవారం రాత్రి అనారోగ్యంతో పరమపదించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తీవ్ర మనస్థాపానికి గురై కణేకల్లు క్రాస్‌గ్రామంలోని లింగారెడ్డి స్వగృహానికి చేరుకుని ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## టిడిపికౌన్సిలర్ రత్నప్ప చౌదరిపై కేసు నమోదు

పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త
నగర పంచాయతీ కార్యాలయానికి తాళాలు వేసి,ముళ్ళకంపలు వేసి విధులకు ఆటంకం కలిగించాడనే నేరంపై 20వ వార్డు కౌన్సిలర్ రత్నప్పచౌదరిపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి కమీసనర్ వెంకటరామిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. 20వ వార్డు పెద్ద కమ్మవారిపల్లిలో ఐదురోజులుగా త్రాగునీరు సరఫరా కాలేదని, ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం లేనందున కౌన్సిలర్ ఈ నెల 17వ తేదిన కార్యాలయం నుండి అధికారులను బయటకు పంపి ముళ్ళకంచె వేసిన సంగతి విధితమే. దీనిపై కమీషనర్ కార్యాలయంలో పని చేసే ఉద్యోగులను పంపించి విధులకు ఆటంకం కలిగించాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ చర్యను మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైసిపి కౌన్సిలర్లు,నాయకులు తీవ్రంగా ఖండించారు. విపక్షాల వార్డుల పట్ల వివక్ష చూపలేదన్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

## వాల్మీకులను ఎస్‌టిలుగా గుర్తించండి


తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న వాల్మీకి సంఘం నాయకులు దృశ్యం

బుక్కపట్నం రూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : వాల్మీకులను ఎస్‌టిలుగా గుర్తించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రమైన బుక్కపట్నంలో తహశీల్దార్‌కార్యాలయంలో తహశీల్దార్ నటరాజ్‌కు ఆ సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు పెనుకొండ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో విజయవాడలోని అలంకార్ సర్కిల్ ధర్నా చౌక్‌లో అక్టోబర్ 02వ తేది నుండి నిర్వహిస్తున్న సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా మండలంలోని అగ్రహారం సర్పంచ్ తంగెం నాగేంద్రమ్మ, తంగెం నరసింహులు ఆధ్వర్యంలో వాల్మీకులు తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రక్క రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలలో వాల్మీకులను ఎస్‌టిలుగా గుర్తింపు ఇవ్వడం జరిగిందని, ఇక్కడ మాత్రమే వాల్మీకులు బిసిలుగా గుర్తింపబడడం అన్యాయమన్నారు. కావున వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వీడి రాష్ట్రంలోని వాల్మీకులందరినీ ఎస్‌టిలుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నటరాజ్ మాట్లాడుతూ, మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తంగెం నరసింహులు, కొడపగానిపల్లి కేశవ, లక్ష్మినారాయణ, ఎం.శ్రీనివాసులు, సి.బొజ్జప్ప, సి.చెన్నప్ప, ఎన్.నరసింహప్ప, చిన్నమాదప్ప, చిన్న కేశప్ప, బత్తునేని నాగేంద్ర, నాగప్ప, ఎస్.విశ్వనాథ్, చింతకాయల రవి, చింతకాయల వినోద్, చింతకాయల సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ వ్యర్థాలను తొలగించండయ్యా...


శ్రీసత్యసాయి కల్యాణ మండపం ఎదుట వదిలివేసిన వ్యర్థాలు దృశ్యం

బుక్కపట్నం, అక్టోబర్ 19, ప్రభాతవార్త : మండల కేంద్రమైన బుక్కపట్నంలోని శ్రీసత్యసాయి కల్యాణమండపం ఎదుట వదిలి వేసిన సిమెంట్ వ్యర్థాలను తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వయో వృద్ధులు ఈ కల్యాణ మండపం ఎదుట కూర్చొని కాలక్షేపం చేసుకోవడానికి శ్రీసత్యసాయి కల్యాణమండపం ఎదుట అనుకూలంగా ఉండేది. అయితే ఇటీవల సిమెంట్ రహదారి వేయడం ద్వారా సదరు వ్యర్థాలను అక్కడే వదిలి వేయడంతో ఆ ప్రాంతంలో ఇబ్బంది కర పరిస్థితులు నెలకొన్నాయని, అటువైపు నడిచే టప్పుడు తమకు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనన్న భయాందోళనలను వృద్ధులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ వ్యర్థాలు తొలగించండయ్యా అంటూ వారు విన్నవించుకుంటున్నారు.

## భూసేకరణ ప్రక్రియవేగవంతం చేయండి

### - జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తిరూరల్, అక్టోబర్ 19, ప్రభాతవార్త : జిల్లాలో చేపడుతున్న వివిధ జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం బెంగుళూరు–మైదుకూరు–అమరావతి–విజయవాడ ఆరులైన్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి సంబంధించి కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ నందు భూసేకరణ ప్రక్రియపై ఆర్‌డిఓలు, తహశీల్దార్‌లతో జిల్లా సంయుక్త కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ ప్రక్రియ చాలా ప్రధాన అంశమని, దీనికి అత్యంత ప్రాధానత్య ఇచ్చి ఆయా ప్రాజెక్టులకు సంబంధించి సకాలంలో భూసేకరణ చేపట్టాలన్నారు. ఇందు కోసం ఆయా శాఖల అధికారులు అన్ని విధాల చర్యలు తీసుకోవాలని, కొడికొండ చెక్‌పోస్టు–హిందూపురం 544 రహదారి, ఎన్‌హెచ్ 44, ఇతర రహదారుకుల సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. వారం రోజుల్లోగా 3జి, అలాగే నేషనల్ హైవే 342 పనులను పూర్తి చేసి సంబంధించిన ప్రతిపాదనలను మూడు నాలుగు రోజుల్లోగా సమర్పించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కె.కార్తీక్, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, ధర్మవరం ఆర్‌డిఓ తిప్పేనాయక్, కదిరి ఆర్‌డిఓ రాఘవేంద్ర, ఎక్స్‌ప్రెస్ హైవే ఎఇ రామకృష్ణ, ఎన్.హెచ్.హైవే ఎఇ గిడ్డయ్య, ఆయా మండలాల తహశీల్దార్లు, కలెక్టర్, సూపరింటెండెంట్ రియాజ్, పాల్గొన్నారు.


భూసేకరణ ప్రక్రియపై అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ దృశ్యం

## ఈ-క్రాప్ బుకింగ్‌ను పక్కాగా చేపట్టండి

### - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్


ఈ క్రాప్‌బుకింగ్ నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పుట్టపర్తిరూరల్, నవంబర్ 19, ప్రభాతవార్త
వ్యవసాయ అధికారులు ఈ-క్రాప్ బుకింగ్‌ను 100 శాతం పక్కాగా చేపట్టాలని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. బుధవారం కొత్తచెరువు మండల పరిధిలోని కొత్తపల్లి, నారేపల్లి, తిరుమలదేవరపల్లి, మైలసముద్రం, భైరాపురం తదితర గ్రామాల పరిధిలో ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఖరీఫ్ సీజన్ నందు 8,09,509 ఎకరాల్లో 2,73,520 మంది రైతులు వేరుశనగ, కంది, తదితర రకాల పంటలను సాగు చేయడం జరిగిందన్నారు. అందులో ఇప్పటి వరకు 7,85,069 ఎకరాల్లో 2.63 లక్షల మంది రైతులకు పైగా ఈ క్రాప్ బుకింగ్ ప్రకియను చేటప్టి ఈ కెవైసిని 97.5 శాతం పూర్తీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన రైతులు ఇతర రాష్ట్రాల్లో ఉండి అందుబాటులో లేకపోవడం వల్ల ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియ ను చేపట్టలేదన్నారు. గతంలో జరిగిన తప్పులు పునరావృతంకాకుండా ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని, అందుకోసం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా పంట నమోదు, రైతుల వివరాలు, ఏ పంట సాగు చేశారు. ఎంత విస్తీర్ణంలో సాగు చేశారు? తదితర విషయాలన్నీ సక్రమంగా నమోదు చేశారా? లేదా? అనే పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, వ్యవసాయ అధికారులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## భవన నిర్మాణ పనులు పూర్తీ చేయండి

### - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్


వైద్యఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి:
రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్, అర్బన్‌హెల్త్ సెంటర్లు తదితర భవన నిర్మాణ పనులను సత్వరం పూర్తీ చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ వైద్యఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన కలెక్టర్‌ప్రస్తుతం జరుగుతున్న భవన నిర్మాణాల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం హెల్త్‌క్లీనిక్‌లు, అర్బన్ హెల్త్ సెంటర్లకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నందున ఆయా భవననిర్మాణాలకు సంబంధించిన పెండింగ్ పనులను సత్వరం పూర్తీ చేయాలన్నారు. జిల్లాలో 17 వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌ల నిర్మాణాలు జరుగుతున్నాయని, ఇందులో ముదిగుబ్బ, పరిగి, రొద్దం, కొక్కంటి, తాడిమర్రి ప్రాంతాలలో కేవలం 60 శాతం పనులు మాత్రమే జరిగాయన్నారు. మిగిలిన 7 ప్రాంతాల్లోని హెల్త్ క్లీనిక్‌ల భవన నిర్మాణ పనులను నవంబర్‌లోగా పూర్తీ చేయాలన్నారు. అలాగే డిసెంబర్ లోగా అర్బన్ హెల్త్ సెంటర్ భవన నిర్మాణాలను కూడా పూర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ ఎస్.వి.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.తిప్పేంద్రనాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు నాయక్, డిపిఎం కుళ్ళాయప్పనాయక్, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహేతర సంబంధంతో మహిళ హత్య - బావ ఆత్మహత్య


హత్యకు గురికాబడిన సుంకురత్నమ్మ


ఆత్మహత్యకు పాల్పడిన నాగేంద్ర

గుత్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త : మండలంలోని పూలకుంట గ్రామం లో వివాహేతర సంబంధం కారణంగా ఓ వివాహిత హత్యకు గురికాగా సమీప బంధువు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా వున్నాయి. గ్రామానికి చెందిన సుంకురత్నమ్మ, నరసింహులు భార్యభర్త లు. నరసింహులు అన్న అయిన నాగేంద్ర సుంకురత్నమ్మతో వివాహేతర సంబంధం కొనసాగించేవాడు. ఈ నేపథ్యంలో గత కొంతకాలంగా బావమరదల మధ్య విభేదాలు నెలకొన్నాయి. ఆమె మరొకరితో అక్రమ సంబంధం వుందన్న అనుమానంతో వేధింపులకు గురిచేశాడు. చివరికి ఆమెతో నమ్మబలికి ఆమెను పిలిపించుకుని గ్రామ శివారులోని పొలంలో రాళ్లతో దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటనలో సుంకురత్నమ్మ సంఘటనా స్థలంలో మృతి చెందింది. భయాందోళనకు గురైన బావ నాగేంద్ర ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివాహేతర సంబంధం కారణంగా రెండు కుటుంబాల్లో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న అర్బన్ సిఐ వెంకటరామిరెడ్డి పూర్వాపరాల గురించి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనపై ఆయన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒకే కుటుంబీకులు ఇరువురు మృతి చెందడం పట్ల గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## స్మశానవాటికకు రూ.10 లక్షల ఎంపి నిధులు కేటాయింపు


ఎంపికి కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం

గుత్తి, అక్టోబర్ 19 ప్రభాతవార్త : గుత్తి మున్సిపల్ పరిధిలోని చెట్నేపల్లి దళిత స్మశానవాటికకు బోరు ఏర్పాటుతో పాటు ప్రహరీ నిర్మాణం కోసం ఎంపి ల్యాండ్స్ నుండి 10 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తూ అనంతపురం ఎంపి తలారి రంగయ్య ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా దళిత సంఘాలు సమస్య పరిష్కారం కోసం పోరాడుతున్నాయి. అయితే స్పందించిన ఎంపి తక్షణం నిధులు విడుదల చేయడం పట్ల ఆ ప్రాంత కౌన్సిలర్ రూతమ్మ, భీమలింగ, సుందర్‌రాజులు ఎంపికి కృతజ్ఞతలు తెలిపారు. తమ రాకపోకలకు అనుకూలంగా గేటు తొలగించేందుకు ఎంపి తగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కళాశాలలో జరిగే అన్యాయాలు అక్రమాలను ప్రశ్నిస్తే చదువుకోవడానికి సీట్లు ఇవ్వరా..

-ఐక్య విద్యార్థి, యువజన సంఘాలు



నిరసన తెలియజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

విద్యార్థులు డిగ్రీ కన్వీనర్ కోటాలో సీటు తెచ్చుకున్న ఎస్ఎస్‌బిఎన్ కళాశాల యాజమాన్యంసీటు ఇవ్వకపోవటం చాలా దుర్మార్గం ఎస్ఎస్‌బిఎన్ యాజమాన్యం కళాశాలలో జరుగుతున్న లోతుపాట్లు ఎక్కడ బయటికి చెప్తారో అని సీట్లు ఇవ్వకపోవడం సిగ్గు చేటు, విద్యార్థులకు సీటు ఇచ్చేంత వరకు ఆమరణనిరాహార దీక్ష కనొసాగిస్తామంటూ విద్యార్థి సంధీప్‌రెడ్డి, సాకే అశోక్ కుమార్ విద్యార్థి సంఘాల మద్దతుతో బుధవారం నిరసన తెలియజేశారు. ఎస్ఎస్‌బిఎన్ కళాశాల గేటు ముందు ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చిరంజీవి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్‌కుమార్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ధనుంజయ్, లోకేష్‌కుమార్, ఎఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృధ్వీ, ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థి సంఘాల నాయకులు సురేష్, విద్యార్థి నాయకుడు రాహుల్ తదీరులు నాయకులు దీక్ష చేస్తున్న విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వంశీ, ఆనంద్, మంజు, బాషా, విద్యార్థి యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

శింగనమల, అక్టోబర్ 19 ప్రభాతవార్త



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ కార్య కర్త గుమ్మేపల్లి వడ్డే వెంకట లక్ష్మమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, వడ్డే దాసన్న ఇంటికి వెళ్లి వడ్డే వెంకటలక్ష్మమ్మ బౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారికి 10వేలు ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, గ్రామ కమిటీ అధ్యక్షులు రంగస్వామి, బ్యాళ్ల సుదర్శన్, బెస్త నారాయణస్వామి, అమర్‌నాథ్, రంగస్వామి, అంకన్న, ఓబులపతి, రమేష్, వడ్డే నల్లప్ప, వడ్డే రామాంజినేయులు, శివకుమార్, వడ్డే నాగాంజినేయులు, వీరాంజినేయులు, సుధాకర్‌నాయుడు, వెంకటరమణ, కళ్యాణ్, ఆది తదితరులు పాల్గొన్నారు.

## వరుస వర్షాలతో కుళ్లిన వేరుశనగ పంట

శింగనమల, అక్టోబర్ 19 ప్రభాతవార్త



కుళ్లిన వేరుశనగ పంటను చూపుతున్న రైతు

మండల పరిధిలోని రాచేపల్లి పంచాయితీ ఇరువెందుల గ్రామంలో వరుస వర్షాలతో వేరుశనగ పంట చేనులోనే కుళ్లిపోయింది. గ్రామానికి చెందిన రైతు కొండారెడ్డి మాట్లాడుతూ.. ఏడు ఎకరాలలో వేరుశనగ పంట సాగు చేశానని, పంట కూడా ఆశాజనకంగా పండిందని, కానీ తీరా పంట కోత కోసిన తర్వాత వర్షం విడవకుండా రావడంతో పూర్తిగా పంట మొత్తం చేనులోనే కుళ్లిపోయిందని వాపోయారు. అధికారులు తనపై దయ ఉంచి ఆదుకోవాలని రైతు కోరారు. పంట సాగు చేయడానికి 2 లక్షలు పెట్టుబడి పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

## యన్‌యంయుంఎ జిల్లా కన్వీనర్‌గా ముద్దపాటి లక్ష్మినారాయణ

అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో



ముద్దపాటి లక్ష్మినారాయణ

ఆర్టిసిలో గుర్తింపు పొందిన అతి పెద్ద సంఘం యన్‌యంయు అసోషియేషన్ అనంతపురం జిల్లా కన్వీనర్‌గా ముద్దుపాటి లక్ష్మినారాయణను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పి.వి.రమణారెడ్డి, వై.శ్రీనివాసరావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ముద్దుపాటితోపాటు జిల్లాలోని 7 డిపోల కార్యదర్శిలు కమిటీ సభ్యులుగా నియమించబడ్డారు. 1990లో ఆర్టిసిలో సాధారణ కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి డిపో కమిటీ సభ్యునిగా, జిల్లా ప్రచార కార్యదర్శిగా, జిల్లా ముఖ్య సలహాదారుడిగా ఎన్నికై ఉద్యోగులకు తనదైన శైలిలో సేవలు అందిస్తూ అంచెలంచలుగా ఎదుగుతూ వచ్చారు. ఎస్‌బిటి ఫండ్ ప్రతినిధిగా ఎన్నికైన రాష్ట్ర మహా సభలలో ఉద్యోగుల సమస్యలపై తన వాణిని వినిపించి సంస్థలో మార్పులకు రూపకల్పన చేశారు. ఉమ్మడి అనంత జిల్లాలో అక్రమ రవాణను అరికట్టి సంస్థ ఆదాయాన్ని పెంచడంలో ముద్దపాటి తనదైన ముద్ర వేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. నియామక పత్రాలను అందుకున్న అనంతరం ముద్దుపాటి మాట్లాడుతూ.. తన సేవల ఆవశ్యకతను గుర్తించి జిల్లా బాధ్యతలను అప్పగించుటలో ప్రముఖ పాత్ర వహించిన అన్ని వర్గాల కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఒక నాయకుడిగా కాకుండా సేవకుడిగా సేవలందిస్తూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ముద్దుపాటి నియామకంపై యన్‌యంయుంఎ రాష్ట్ర అధ్యక్షుడు పివి.రమణారెడ్డి,ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు కడప జోనల్ కార్యదర్శి యం.చెన్నారెడ్డి, వివిధ జిల్లాల డిపోల అధ్యక్ష, కార్యదర్శిలు, ఉద్యోగులు, కార్యకర్తలు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

**పరిచయ కార్యక్రమం, జిల్లా కమిటీ సమావేశం :**

యన్‌య్యూం అసోషియేషన్ అనంతపురం జిల్లా నూతన కమిటీ, కార్యక్రమం జిల్లా ప్రజా రవాణాధికారి సుమంత్ ఆధోనితో 20న గురువారం ఉదయం 10 గటలకు ఏర్పాటు చేసినట్లు జిల్లా కన్వీనర్ ముద్దుపాటి లక్ష్మినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి జిల్లా కమిటీ సమావేశం పివికెకె కళాశాలలో ఏర్పాటు చేసినట్లు ఈ సమావేశమునకు జిల్లాలోని అన్ని డిపోల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు విరివిగా ఆపల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశ్వారు. ఈ సమావేశంలో సత్యసాయి , కడప, నంద్యాల, కర్నూలు జిల్లాల నుంచి ముఖ్య నాయకులు హాజరు అగుచున్నట్లు ముద్దుపాటి తెలియజేశారు.

## టీడీపీ నుంచి పలువురు వైకాపాలోకి చేరికలు

శింగనమల, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని జులాకాలువ గ్రామంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి ఆధ్వర ్యంలో బుధవారం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం ఆవరణంలో పలువురు వైకాపాలోకి చేరారు. చేరిన వారిలో ఎం.ఓబన్న, నడిపి గంగన్న, ఓబులేసు, చిన్నగంగన్న, పవన్‌కుమార్, ఓబులపతి, చంద్రబాబు, బాలు, గుత్తి నాగేంద్ర, బ్రహ్మయ్య, ఓబులేసు, ఆదికేశవ, చిన్న నాగన్న, చిన్నఓబన్న, పెద్ద గంగన్న, ఆంజినేయులు, ఈరమ్మ, లక్ష్మి, శశిన, నాగవేణి, వెంకటలక్ష్మి, మునెమ్మ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



టీడీపీ నుంచి వైకాపాలోకి చేరిన దృశ్యం

## నోరు అదుపులో పెట్టుకోకుంటే వైసీపీ తడాఖా చూపిస్తాం

- యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్

అనంతపురం సిటీ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్

జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ డైవర్స్ పేరిట మహిళల పుస్తెలు తెంచిన చరిత్ర ఉందని, అలాంటి వ్యక్తి మహిళల రక్షణ గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని యాదవ కార్పోరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్ విమర్శించారు. జిల్లా వైకాపా కార్యాలయంలో బుధవారం రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్న, విద్యార్థి విభాగం రాష్ట్రకార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్‌లతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవన్‌కళ్యాణ్ రాజకీయాల వేశ్యగా దిగజారుతున్నారని ఘాటుగా విమర్శించారు. నాడు చంద్రబాబునాయుడుపై విమర్శలు చేసిన పవన్‌కళ్యాణ్ నేడు అదే చంద్రబాబునాయుడుతో కలవడం ప్యాకేజీలో భాగం కాదా అని ఆయన ప్రశ్నించారు. గత ఎన్నికల్లోనూ భీమవరం, గాజువాక ప్రజలు పవన్‌కళ్యాణ్‌ను చెప్పుతోకొట్టారని, ఉన్న ఒక్క జనసేన ఎమ్మెల్యే కూడా వదిలి వెళ్లడం పవన్‌కళ్యాణ్‌ను చెప్పుతో కొట్టడం అవుతుందని ఆయన విమర్శించారు. పవన్ కళ్యాణ్ ఎన్ని కవ్వింపు చర్యలకు పాల్పడినా మేము సహాయాన్ని కోల్పోమని, అయినా మరోసారి పవన్‌కళ్యాణ్ వైసిపి పట్ల దిగజారుడు వ్యాఖ్యలు చేస్తే వైసీపీ తడాఖా చూపిస్తామ్మని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ మీసాల రంగన్న మాట్లాడుతూ.. రాజకీయాలలో హుందాగా ఎలా నడుచుకోవాలో ముఖ్యమంత్రిని చూసి నేర్చుకోవాలని పవన్‌కళ్యాణ్‌కు సూచించారు. రాష్ట్ర రాజకీయాలలో ప్యాకేజీల కోసం పార్టీ పెట్టిన ఘనత పవన్‌కళ్యాణ్‌కు మాత్రమే దక్కుతుందని, ప్యాకేజీ కోసం ఏ స్థాయికైనా దిగజారే వ్యక్తిగా పవన్‌కళ్యాణ్‌చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. సమావేశంలో వైసీపీ నేతలు శ్రీనివాస్ దత్త, రాజు రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు స్థలాలు చూపించండి

- ఎస్సీ, ఎస్టీ సంఘాల జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి

శింగనమల, అక్టోబర్ 19 ప్రభాతవార్త



తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా స్మశాన వాటికలకు స్థలాలు చూపించాలని ఎస్సీ, ఎస్టీ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు ఈశ్వరమ్మను కలిసి వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలకు స్మశాన వాటికలు లేవని తక్షణం ఏర్పాటు చేయాలని, అడగడంలోనే అలసి పోయామని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స ్పందించి స్మశాన వాటికలు ఏర్పాటు కోసం ప్రతి గ్రామంలో 3 ఎకరాల చొప్పున స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కావేటి ఉమా మహేశ్వరి, క్విట్ ఇండియా ఫేరోస్ జిల్లా అధ్యక్షులు వేపమాను వినోద్‌కుమార్, దళితహక్కుల సంఘం రేకులకుంట రామాంజినేయులు, అంబేద్కర్ సేన రామకృష్ణ, జెఏసి నాయకులు బాల వీర నారాయణ, వెంటరాముడు, నాగార్జున, వెంకటేష్, అంజి, అనిల్ పాల్గొన్నారు.

## గ్రహణమొర్రి వ్యాధి గ్రస్తులకు వైద్య పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త



వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఏపిసి తిలక్

నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోని భవిత కేంద్రంలో బుధవారం చెన్నై ఆధారిత సవితా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ (డెంటల్ కాలేజీ) వారు మానవతా దృక్పథంతో అనంతపురం జిల్లాలో గుర్తించిన 17 మంది బాల బాలికలు గ్రహణ మొర్రి-గ్రహణ శూల (సిఎల్‌సిపి) స్థితిని తెలుసుకోవడానికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారిని సవితా డెంటల్ కాలేజ్ వారు ఉచితంగా సిఎల్‌సిపి ఆపరేషన్ చేస్తారని, అనంతపురం నుండి చైన్నెకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తారని, ఆపరేషన్ అయినపోయిన తర్వాత కూడా వైద్యుల సలహా ప్రకారం ఆసుపత్రిలోనే కొన్ని రోజులు ఉంచి తర్వాత మళ్లీ ప్రత్యేక బస్సులో అనంతపురంకు చేర్చుతారని, పూర్తి ఖర్చులు అన్ని సవితా డెంటల్ భరిస్తుంది. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్ష ఏపిసి కె.తిలక్ విద్యాసాగర్, ఐఈడీ జిల్లా కోఆర్డినేటర్ దివాకర్‌రెడ్డి, అసిస్టెంట్ ఐఈడీలు రామచంద్ర, రమణ, సవితా డెంటల్ కాలేజ్ డాక్టర్లు రవళిక, భువనచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటను పరిశీలించిన సిపిఐ నాయకులు

ఆత్మకూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త



వేరుశెనగ పంటను పరిశీస్తున్న దృశ్యం

ఆత్మకూరు మండలంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న వేరుశెనగ పంటను సిపిఐ పార్టీ నాయకులు బుధవారం వరిశీలించారు. మండల కేంద్రానికి చెందిన గోవిందారెడ్డి పొలంలో వర్షాలకు దెబ్బతిన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు 2017 సంవత్సరం నుంచి ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ సరిగా అందలేదన్నారు. జిల్లాల్లో ఎక్కువగా వేరుశెనగ సాగుచేస్తాన్నారు. ప్రతి ఏడాది అతివృష్టి, అనావృష్టితో రైతులు తీవ్రంగా నష్టపోయి, అప్పులుపాలైన రైతుల మీద కనిరం చూపడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అకాల వర్షాలకు కొద్దిపాట్టి పండిన పంట కూడా తడిచిపోయి పశువులు తినడానికి మేత కూడా లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ సహాయ కార్యదర్శి శ్రీకాంత్, ఉపాధ్యక్షులు బండారు శివ, చలపతి, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలును పంపిణీ చేసిన సర్పంచ్ వరలక్ష్మి

ఆత్మకూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త



మొక్కలును పంపిణీ చేస్తున్న సర్పంచ్, అధికారులు

జనశిక్షణ సంస్థ ఆధ్వరంలో మహిళలకు టైలరింగ్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలకు ఆత్మకూరు సర్పంచ్ వరలక్ష్మి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను పెంచాలని, చెట్లు వల్ల మానవులకు కల్గే ఉపయోగాలను వివరించారు. ప్రతి ఒక్కరు చెట్లును పెంచాలని కోరుతూ శిక్షణ పొందుతున్న మహిళలకు చెట్టును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనశిక్షణ సంస్థ డైరెక్టర్ సొదగర్, వన్నూరప్ప, మహిళలు, అధికారులు పాల్గొన్నారు.

## 22న మండల స్థాయి క్రీడాలకు ఎంపిక

రాప్తాడు, అక్టోబర్ 19 ప్రభాతవార్త

రాప్తాడు మండల స్థాయి క్రీడలకు ఎంపిక కార్యక్రమం ఈనెల 22 రాప్తాడు మండలంలో నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, మండల విద్యాధికారి మల్లికార్జున తెలియజేశారు. ఈ క్రీడా ఎంపికలో కబడ్డీ, ఖోఖో వాలీబాల్, త్రోబాల్, అథ్లెటిక్స్ నందు 14, 17 సంవత్సరాల బాలబాలికలకు ఉంటాయని. ఎంపికలో పాల్గొను క్రీడా కారులు రాప్తాడు మండలంలోని ఏదేని ఉన్నత పాఠశాలలో చదువుతున్న వారై ఉండాలని మండల కోఆర్డినేటర్ కేశవమూర్తి తెలియజేశారు.

## వరద బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

అనంతపురం అర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

అనంతపురం నగరంలో వచ్చిన భారీ వరదల కారణంగా వేలాది కుటుంబాలు నష్టపోవడం జరిగిందని వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు పూల బాషా, టిఎన్‌టియుసి యూసి నాయకులు మహ్మద్ షఫి, జె.నాగరాజు, డి.రామాంజినేయులు తదితరులు డిమాండ్ చేశారు. స్థానిక టీడీపీ జిల్లా కార్లాయయంలో టీఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రధానంగా ఈ వరదలు అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు నష్టపోవడానికి ప్రధాన కారణంగా ప్రభుత్వ వైఫల్యమే అన్నారు. అధికార పార్టీనేతలు అడ్డు అదుపు లేకుండా కబ్జాలు చేసి అక్రమ కట్టడాలు కట్టడంతోనే ఈ విధంగా నీటి ప్రవాహం కానీలోకి ప్రవేశించడం జరిగిందని వారు తెలియజేశారు. దాదాపు 10వేలకుటుంబాలు పూర్తిగా నష్టపోతే కేవలం 2280 కుటుంబాలు మాత్రమే నష్టపోయాయని ప్రకటించడం దుర్మార్గమని నిజంగా ప్రభుత్వానికి వరద బాధిత కుటుంబాలపైన ఏ మాత్రం చిత్తశుద్ది ఉన్నా స్థానిక ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి రాజకీయాలకు అతీతంగా ప్రతి కుటుంబానికి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టియుసి నాయకులు మంజు, నాల్‌బంద్ షేక్షా, శీనా నాయక్ పాల్గొన్నారు.

## హోమియో మందుల పంపిణీ

అనంతపురం అర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త



హోమియో మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

అవే స్వచ్ఛ ంద సంస్థ సహకారంతో అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు గత రెండు మూడు రోజుల నుంచి అనంతపురంలో వరద ముంపు ప్రాంతాలైన రుద్రంపేటపంచాయితీలో డెగ్యూ, విష జ్వరాలు ప్రజబలకుండా ఉచిత హోమియో మందులు పంపిణీ చేయడం జరిగింది. అందులో భాగంగా బుధవారం విశ్వశాంతి నగర్‌లో ఉచిత హోమియో మందులు పంపిణీ చేస్తున్నటువంటి అనంతపురం అర్బన్ తెలుగు దేశం పార్టీ నాయకులు ఎస్సీ సెల్ నగర ప్రధాన కార్యదర్శి చిర్రోళ్ల రామాంజినేయులు, రుద్రంపేట ప్రధాన కార్యదర్శి వడ్డే మురళీ, రుద్రంపేట ఉపాధ్యక్షులు వరున్‌చౌదరి, రుద్రంపేట బీసి సెల్ అధ్యక్షులు గంగవరం అంజి, సీనియర్ నాయకులు ఉప్పెర శ్రీనివాసులు, చెరుకూరి సుధాకర్, జూటూరు వెంకట, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ చిత్రపటాలను దగ్ధం

ఎస్కేయూ, అక్టోబర్ 19 ప్రభాతవార్త



పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను దగ్ధం చేస్తున్న దృశ్యం

అనుచిత వ్యాఖ్యలు చేసిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిత్రపటాలను బుధవారం ఎస్కేయూ ముఖ ద్వారం వద్ద వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చిత్ర పటాలను చెప్పులతో కొడుతూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. నిజ జీవితంలో సినిమా డైలాగులు చెల్లవు అని తక్షణమే పవన్‌కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో రాష్ట్రంలో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి సుధీర్‌రెడ్డి, పి.హేమంత్ కుమార్, భానుప్రకాష్‌రెడ్డి, బీదల జయచంద్రరెడ్డి, కిరణ్, తేజ, శివ, బండి రాకేష్, మహేష్‌రెడ్డి, యశ్వంత్, హనుమంత్, వాసు, మన్‌ప్రీత్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య చికిత్సలు

అనంతపురం, అక్టోబర్ 19 ప్రభాతవార్త బ్యూరో



కళ్లను పరీక్షిస్తున్న డాక్టర్

ఇండియన్‌రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ, ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్సిట్యూట్ సంయుక్తంగా బాలబాలికల సంరక్షణ కేంద్రా లలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అవసర మైన వారికి అద్దాలు, ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ కార్య క్రమంలో భాగంగా ఇండియన్‌రెడ్ క్రాస్‌సొసైటీ అనంతపురం జిల్లా శాఖ ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్స్‌ట్యూట్ రోటరీ పురంగ్రామంలో జీవని వాలంటరీ ఆర్గనైజేషన్‌లో బాలబాలికలకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా కోఆర్డినేటర్ బి.రమేష్, ఎల్‌వి. ప్రసాద్ ఐ ఇన్సిట్యూట్ కోఆర్డినేటర్ ఎండి రఫిక్, జీవని వాలంటరీ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జ్ బి.లక్ష్మినారాయణరెడ్డి, టెక్నిషియన్ హెచ్.కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువకుని ప్రాణాన్ని కాపాడిన పోలీసులు

ఆత్మకూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త



పోలీసులు కాపాడిన యువకుడు

ఆత్మకూరుకు చెందిన ముత్యాలు అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటుండగా అడ్డుకొని బాధితున్ని చికిత్స కోసం ఆసుపత్రికి స్థానిక పోలీసులు తరలించారు, ఈ విషయంపై స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆత్మకూరుకు చెందిన ముత్యాలు పురుగులమందు తాగి ఆత్మహత్యకు చేసుకుంటున్నానంటూ తన సోదరుడికి వాట్సాప్‌లో వీడియో కాల్ చేశాడు. ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితులో వెంటనే పోలీసులును ఆశ్రయించరన్నారు. వెంటనే బాధితునితో మాట్లాడుతూ ఆత్మహత్య చేసుకోవద్దని, నీకు పోలీసులు అండగా ఉంటామని భరోసా ఇస్తూ ఫోన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. అప్పటే పురుగుల మందు తాగాడని తెలియడంతో ఉన్నతాధికారుల సూచనల మేరకు హుటాహుటిన జిల్లా కేంద్రంలోని టెక్నికల్ సిబ్బంది సాయంతో ఆత్మహత్య చేసుకుంటున్న వ్యక్తి లైవ్ లొకేషన్ తెలుసుకున్నారు. హుటాహుటిన స్టేషన్‌లోని సిబ్బందితో బాధితుడు ముట్టాల గ్రామ సమీపంలో ముళ్లపొదల్లో ఉన్న బాధితుని గుర్తించి బయటకు తీసుకువచ్చి పోలీసుల వాహనంలో ఆత్మకూరుకు చేర్చామన్నారు. 108 ద్వారా మెరగైన చికిత్స కోసం జిల్లా అసుపత్రికి తరలించామన్నారు. ప్రస్తుతం ముత్యాలు ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. పోలీసు సకాలంలో స్పందించడంతో ఓ ప్రాణాన్ని కాపాడారంటూ ప్రజలు ప్రశ ంసలు కురిపిస్తున్నారు. ఎస్ఐ శ్రీనివాసులుకు మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## 21న మెగా కంటి వైద్యశిభిరం

పామిడి, అక్టోబర్ 19 ప్రభాతవార్త

పామిడి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 21న శుక్రవారం స్థానిక షాదీఖానాలో బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షులు డాక్టర్ మురళీకృష్ణ నేడొక ప్రకటనలో తెలిపారు. వైద్యశిభిరంలో బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణులు పరీక్షలు చేపడుతారని అవసరమైతే ఆపరేషన్లు చేయించటం జరుగుతుందన్నారు. ప్రజలంతా మెగా కంటి వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ శిభిరంలో పాల్గొను వారంతా ఆధార్‌కార్డు లేదా ఓటర్‌కార్డు, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫోటోలు తీసుకుని రావాలని కోరారు.

## విష జ్వరాలు వ్యాపించకుండా తగు చర్యలు చేపడుతున్నాం

సర్పంచ్ సుగాలి పద్మావతి

అనంతపురం రూరల్, అక్టోబర్19ప్రభాతవార్త



బ్లీచింగ్ పౌడర్ వేయిస్తున్న సర్పంచ్ సుగాలి పద్మావతి

గత వారం క్రితం అధిక వర్ష ప్రభావంతో జలదిగ్బంధంలో కురుకుపోయిన కాలనీలో నీరు లేకపోవడంతో ఆ కాలనీ అన్నీ శుభ్రం చేయించి కాలనీలో నివసించే ప్రజలకు ఎటువంటీ విష జ్వరాలు వ్యాపించకుండా తగు చర్యలు చేపట్టడడం జరుగుతుందని అలాగే కాలనీలాలో నివసించే ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా జీవించవచ్చాని, అదే విధంగా ఆనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చాని రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి తెలిపారు. బుధవారం ఆమె గ్రామ పంచాయితీలో వర్షం వలన జల దిగ్బంధంలో కురుకుపోయిన చంద్రబాబునగర్ విశ్వశాంతినగర్, మోటరోదయ కాలనీలో స్వచ్ఛత, పాగింగ్, శానిటేషన్ పనులు నిర్వహించి కాలనీలు మొత్తం శుభ్రం చేయించి వీధులు మొత్తం బ్లీచింగ్ పౌడర్ వేయించారు. కాలనీలోని వీధుల్లో తిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలంటు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వారం క్రితం అధిక వర్ష ప్రభావంతో జలదిగ్బంధంలో కురుకుపోయిన కాలనీలో నీరు లేకపోవడంతో ఆ కాలనీ అన్నీ శుభ్రం చేయించి కాలనీలో నివసించే ప్రజలకు ఎటువంటీ విష జ్వరాలు వ్యాపించకుండా తగు చర్యలు చేపటాలని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు పంచాయితీ కార్యదర్శి నరసింహారెడ్డితో కలసి జలమాయమైనా కాలనీ మొత్తం శుభ్రం చేయించి వీధులు మొత్తం బ్లీచింగ్ పౌడర్ వేయించి ప్రజలకు ఎవరికి విష జ్వరాలు వ్యాపించకుండా తగు చర్యలు చేపటడడం జరిగిందన్నారు. అలాగే కాలనీలో నివసించే ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు ఎటువంటి రోగాలు రావన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యమును కాపాడడం కోసం డెంగ్యూ, మాలేరియా, టైపాయిడ్ వంటి వ్యాధులు నిర్మలన కోసం గ్రామ పంచాయితీలలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసి అదే విధంగా వీధుల్లో బ్లీసింగ్ పౌండర్‌తో పాటు పాగింగ్, శానిటేషన్ పనులు నిర్వహిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు ఆదినారాయణ నాయక్, గ్రామ పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

బుక్కరాయసముద్రం అక్టోబర్ 19 ప్రభాతవార్త



వైద్య సిబ్బందితో మాట్లడుతున్న ఎంపిపి సునీత

విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సంబంధిత వైద్యాధి కారులను ఎంపిపి డి.సునీత ఆదేశిం చారు. బువదారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలోని ఎపిటిడబ్ల్యూఆర్ పాఠశ ాలలో నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను పరిశీలించారు. అనంతరం వారు మాట్లడుతు గతరెండు రోజులుగా అనారోగ్యంతో బాదపడుతున్న విద్యార్థులను పరామర్శించి ఆరోగ్య సమస్యలను అడిగితెలుసుకున్నారు. విద్యార్థుల తరగతిగదులను తనికిచేసి విద్యా బోధన గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం మెనుప్రకారమే ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సునీత తోపాటు వైసిపి నాయకులు బుల్లే నారాయణస్వామి, వైద్యాదికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

కదిరి, అక్టోబర్ 19, ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీ పరధిలోని బిలాల్‌నగర్‌కు చెందిన మున్వర్ బుధవారం జరిగిన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వెంటనే కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి హుటాహుటిన వారి ఇంటికి వెళ్లి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ 25 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందచేసి అన్ని విదాలా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతోపాటు కౌన్సిలర్లు షాను, మాజీ ఎంపి కర్నల్ నిజాంలు ఉన్నారు.

## క్రీడలతో స్నేహ బావం పెంపొందుతుంది



వాలీబాల్ టోర్నీ ప్రారంభిస్తున్న ఎంపిపి తోట

కదిరి టౌన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త

క్రీడా పోటీలు విద్యార్థిని విద్యార్థుల్లో స్నేహ బావం పెంపొంది పదికాలాలపాటు ప్రేమాభిమానాలు ఉంటాయని కదిరి ఎంపిపి తోట అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా స్థానిక కాళసముద్రం గురుకుల పాఠశాలలో బుధవారం కదిరి నియోజకవర్గంలో పాఠశాలకు చెందిన విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలను ఎంపిపి అమర్నాథ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి వాలీబాల్ క్రీడను ఆడారు.

## ప్రజలకు అండగా మేముంటాం



పరామర్శిస్తున్న బండారు శ్రావణిశ్రీ

నార్పల రూరల్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

మండలంలోని బండ్లపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాల వారిని బండారు శ్రావణిశ్రీ బుధవారం పరామర్శించారు. ఈ సందర ్భంగా బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందన్నారు. అనంతరం బాధిత కుటుంబాలకు పండ్లు పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి ఇళ్ల వాడ తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని శక్తి వంచన లేకుండా ప్రజలకు ఎల్లప్పుడూ మంచి జరిగేలా ముందడుగు వేస్తామని ఆమె హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బందలేదు నాగార్జుననాయుడు, మాజీ కన్వీనర్ బండి మోహన్, నడిమిదొడ్డి నరసయ్య, జి.శివారెడ్డి, పి.శేషానందరెడ్డి, సి.మల్లి, కేశవరెడ్డి, డిష్ లక్ష్మిరెడ్డి, కె.శివారెడ్డి, వి.హనుమంతరెడ్డి, రామకృష్ణారెడ్డి, యూత్ ఐకాన్ దినేష్‌రెడ్డి, గొల్లపల్లి నాగరాజు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్-2020

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్-2020పై ఉపాధ్యాయులకు ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సైన్స్ సెంటర్‌లో గురువారం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.శాముయేలు తెలియజేశారు. 10 నుంచి 2 గంటల వరకు గుత్తి డివిజన్ వారికి, 2 నుంచి 5 వరకు అనంతపురం డివిజన్ వారికి శిఔణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఉన్నత/ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఒక సైన్స్ ఉపాధ్యాయుడు తప్పక హాజరయ్యే విధంగా ప్రధానోపాధ్యాయులు తగుచర్యలు తీసుకోవాలని తెలియజేశ్వారు.

04ATP13.qxd:04ATP13.qxd 20/10/22 10:29 PM Page 1



# చంద్రబాబు పవన్‌ల కలయిక ఊహించిందే..!

- రాజకీయ మనుగడకే వారి ఐక్యత - 2024లోనూ జగనే సీఎం
- అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



మహిళకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం సిటీ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, టీడీపీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు కలయిక ఆశ్చర్యంక లిగించేది ఏదీ కాదని ప్రజలంతా ఊహించేదేనని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 24వ డివిజన్‌లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని స్థానిక కార్పోరేటర్ సంపంగి రామాంజినేయులతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు లబ్ది చేకూరిన వివరాల బ్రౌచర్లను అందించి ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని ఆయా సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాజకీయ మనుగడ కోసం చంద్రబాబునాయుడు పవన్‌కళ్యాణ్‌లు ఒక్కటయ్యారు తప్పా ప్రజా సంక్షేమంకోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఏమీ కాదన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలన అందిస్తుండటంతో ప్రజలంతా మరోమారు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి గతం కంటే మిన్నగా పట్టం కట్టేందుకు సిద్ధమవుతున్నారన్నారు. ప్రజా స్పందన చూసి తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదన్నదానితోనే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు కలవడమే కాకుండా అన్ని పార్టీలు కలిసి రావాలంటున్నారని పేర్కొన్నారు. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు సభ్య సమావేశం తలదించుకునేలా ఉన్నాయన్నారు. ఒక పార్టీ అధినేతలా కాకుండా దిగజారుడు వ్యక్తిలా పవన్‌కళ్యాణ్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేవలం సినిమాల్లోనే పవన్‌కళ్యాణ్ హీరో అని రాజకీయ జీవితంలో జీరో అని పేర్కొన్నారు. హుందా రాజకీయాలు వైసీపతోనే సాధ్యమన్నారు. ఇప్పటికైనా వారు ఎన్నికుయుక్తులు పన్నినా కుట్రలు చేసినా 2024 ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, నగర కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు ఓబిరెడ్డి, వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, పోతులయ్య, నాగార్జునరెడ్డి, నగేష్, చిరంజీవి, సంపంగి రాయుడు, సంపంగి రవికుమార్, ఆరె కటిక సంఘం నేతలు నాగేంద్ర, దివాంజిరావు, చంద్రనాయక్, కార్పోరేటర్లు సైపుల్లాబేగ్, అనిల్‌కుమార్‌రెడ్డి, ఇషాక్ తదితరులు పాల్గొన్నారు.

# గడప-గడపలో అపూర్వ ఆదరణ

## సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం



సంక్షేమ పథకాల లబ్ధిని మహిళలకు వివరిస్తున్న ఎంఎల్ఏ ప్రకాష్‌రెడ్డి, జడ్.పి చైర్మెన్ బోయ గిరిజమ్మ

**ఆత్మకూరు అక్టోబర్ 19 ప్రభాతవార్త**

మండలంలోని శింగంపల్లి తాండాలో రాప్తాడు నియోజవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బుధవారం నిర్వహించిన గడప-గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది. జిల్లా పరిషత్ చైర్మెన్ బోయ గిరిజమ్మ, ఎంఎల్ఎ ప్రకాష్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధిలతో గ్రామంలో ప్రతి ఇంటింటికీ వెళ్లగా ప్రజలు సాదరంగా ఆహ్వానం పలికారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి జరిగిన లబ్ధి తెలియజేస్తూ అందుకు సంబందించిన లబ్ధి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలను అందించినట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను రూపొందించి ప్రజలకు అందిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో 95 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కొనియాడారు. పేదల పక్షపాతి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే సంక్షేమ పథకాల ద్వారా రేషన్ కార్డు కల్గిన ప్రతి కుటుంబం లక్షలాది రూపాయలు లబ్ధి పొందుతున్నాయని రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఫలాలతో పాటు వారి వ్యక్తిగత సమస్యలను అడిగి తెలుసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఎమ్మెల్యే స్పందిస్తున్న తీరు పట్ల ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు. నేను విన్నాను.. నేను ఉన్నాను అంటూ ఆరోజు పాదయాత్రక్ష జగనన్న చెప్పినవిధంగానే ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్ని వర్గాలకు అండగా నిలిచారనితోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ప్రతి కుటుంబం లక్షాధికారులను చేయాలనేదేజగనన్న సంకల్పం అన్నారు. ఇంతటి పెద్ద మనస్సు ఉన్న ఆయన్ను మరోమారు మనసారా దీవించాలని విజ ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపి, వైఎస్ ఎంపిపిలు, సర ్పంచులు, చైర్మెన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ప్రజలకు మౌళిక సధుపాయాలను కల్పించండి

- వి.కే.ఆదినారాయణరెడ్డి కాలనీలో పర్యటించిన పెరుమాళ్ళ



ప్రజలతో చర్చిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి.

**పామిడి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రజలకు మౌళిక సధుపాయాలను కల్పించి వారి అభ్యున్నతికి పాటుపడాలని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని వి.కే.ఆదినారాయ ణరెడ్డి కాలనీలో బుధవారం రాత్రి పర్యటించిన పెరుమాళ్ళ జీవానందరెడ్డి అక్కడ నెలకొన్న సమస్యలపై ప్రజలతో చర్చించారు. ఏళ్ళతరబడి ఇక్కడ నివాసం ఉంటున్నా మని అప్పటి నగరపంచాయతీకి పన్నులు చెల్లించిన ప్పటికీ అధికారులు కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించలేదని ప్రజలు వాపోయారు. రోడ్ల నిర్మాణం జరగకపోవటం కారణంగా డ్రైనేజీ అస ్తవ్యస్థంగా తయారైందని వర్షమెస్తే నీరు ఎక్కడికక్కడ స్థంబిం చిపోయి బయట సంచరించలేని పరిస్థితులు దాపురిం చాయని, దోమలు విజృంభిస్తున్నాయని రాత్రి సమయా ల్లో పరిస్థితి మరింత అద్వాన్నంగా తయారై భయాం దోళన మద్య జీవనం సాగిస్తున్నామన్నారు. మిడ్‌పెన్నార్ నుండి పెన్నానదికి వరదనీటిని విడుదల చేయటం కారణంగా గత రెండు నెలలుగా త్రాగునీరు సరఫరా నిలిచిపోయిందని అధికారులు ట్యాంకర్ల ద్వార సరఫరా చేస్తున్న నీరు అవసరాలకు అనుగుణంగా సరిపడటం లేదన్నారు. అధికారులు కాలనీ సమస్యలపై నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని మీరైనా మా సమస్యలను పరిష్కరిం చాలని పెరుమాళ్ళ జీవానదరెడ్డిని కోరారు. దీంతో స్పందించిన ఆయన మీకు అండగా ఉంటామని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**అధికారులకు భవిష్యత్తుపై ముందుచూపు లేకపోవటంతో త్రాగునీటి సమస్య నెలకొంది :** పామిడి పెన్నానదికి దాదాపు 1.50 లక్షల కూసెక్కుల కెపాసిటీ ఉందని మిడ్‌పెన్నార్ నుండి పెన్నానదికి కేవలం 22 వేల క్యూసెక్కుల నీటిని మాత్రమే వదిలారని అధికారులకు భవిష ్యత్తుపై ముందుచూపు లేకపోవటంతోనే పట్టణంలో త్రాగునీటి సమస్య తలెత్తిందని తెలియజేశారు. పెన్నానది నుండి ఇతర ప్రాంతాలకు నీటిని తరలిస్తున్న అధికారులు ఇక్కడి ప్రజలకు త్రాగునీటిని అందిచకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. తక్షణం సత్యసాయి ప్రాజెక్టు ద్వార



పెరుమాళ్ళ జీవానందరెడ్డికి సమస్యలను తెలుపుతున్న కాలనీ ప్రజలు

పట్టణ ప్రజలకు త్రాగునీటని సరఫరా చేస్తూ మరోసారి ఇక ్కడి త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా ప్రభుత్వం స్టోరేజ్ సంపులను నిర్మించి వాటి నుండి మోటార్లతో త్రాగునీటిని పంపింగ్ చేపడుతూనే నిరంతరం సత్యసాయి ప్రాజెక్టు ద్వార త్రాగునీటని సరఫరా చేయించి ప్రజల భవిష ్యత్తుకు భరోసా కల్పి ంచాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ఈకార్యక్రమకంలో మాజీ జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీకాంతమ్మ, మారుతీ వరప్రసాద్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, రామలింగారెడ్డి, శ్రీరాములు, గోవిందు, సూర్యనారాయణరెడ్డి, అశోక్, సంజీవ్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు పాలన చేరువ చేసేందుకే ముఖ్యమంత్రి ఆరాటం- ఎంఎల్ఏ





గ్రామసచివాలయాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం, శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**బత్తలపల్లి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

గ్రామాలకు పాలన చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చారని ఎంఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం ఈదుల ముష్టూరు గ్రామంలో రూ. 40లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ. 17.60లక్షలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకే సచివాలయ భవనాలు, మెరుగైన ఆరోగ్యం అందిచేందుకు డాక్టర్ వైఎస్‌ఆర్ హెల్త్ క్లినిక్‌లను పంచాయితీలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంతో పాటు సత్వర సమస్యల పరిష్కారం కలుగుతుందన్నారు. అంతేకాక నగ్రామాలలో మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. అనంతరం ఆయా భవనాలను, చాంబర్‌లను సర్పంచ్ గోపాల్, ఎంపిటిసి సభ్యురాలు రేణుక, ఎంపిపి గుర్రం వనజ, జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధ, పంచాయితీ రాజ్ డిఈ లోకన్న, మండల ఇంజనీర్ రమణయ్య, తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఓ సాయి మనోహర్ తదితరులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హౌసంగ్ ఏఈ బాలాజీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వరలక్ష్మి, పశువైద్యాధికారి గురునాధరెడ్డి, ఏఓ ఓబిరెడ్డి, వైద్యాధికారిణి తేజశ్రీ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

**గుడిబండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

మండల పరిధజలోని చిగతుర్పి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాధమ్మ, జడ్పిటిసి భూతరాజు, ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఏఓ నారాయణప్ప, తహశీల్దారు మహబూబ్‌పీరా, సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్, స్థానిక సర్పంచు శివరుద్రమ్మ, హనుమంతరాయప్ప, యంజారేగౌడ్, రంగస్వామి, లక్ష్మినారాయణ, ఎంపిటిసి శాంతమ్మసతీష్, రామచంద్ర, సుశీల, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్, వైకాపా నాయకులు కెఎన్ పల్లి నాగభూషణ్, కొంకల్లు కుమార్, జమ్మలబండ పాండు, ఈరన్న, మల్లేష్, అశోక్, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

**యాడికి, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకుని అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. యాడికి పట్టణంలోని వరుసగా నాల్గవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం లాలెప్పకాలనీ, చిన్నవేపమానువీదిలో ఇంటింటికి ఎమ్మెల్యే వెళ్లారు. ప్రజా సంక్షేమంతో మూడేళ్లుగా ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందిన లబ్ది మొత్తాన్ని బుక్‌లెట్ ద్వారా లబ్దిదారులకు ఎమ్మెల్యే వివరించారు. దాదాపు 200 ఇళ్లకు వెళ్లి వారిని పలకరించారు. ఎమ్మెల్యే వెంట కన్వీనర్ బొంబాయి రమేష్, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, భోగాతి బ్రహ్మానందరెడ్డి, సర్పంచు అనురాధ, తహశీల్దార్ అలెగ్జాండర్, ఎంపిడిఒ వెంకటేష్, ఇఒ ఎర్రిస్వామి, కార్యదర్శులు సతీష్, శోభారాణి, హాజీ, ఎంపిటిసిలు వెంకటనాయుడు, రామ్మోహన్, నాగరాజు, నాయకులు తిరుపతి, శ్రీరాములు, శివప్రసాద్, తదితరులు వున్నారు.

# మిరప రైతులను నట్టేట ముంచుతున్న భారీ వర్షాలు..!

- అధిక తేమతో వేర్లు కుళ్లిపోతూ వాలిపోతున్న చెట్లు
- ప్రశ్నార్థకమవుతున్న రూ.100 కోట్లకుపైగా పెట్టుబడులు
- మరిన్ని భారీ వర్షాలు కురిస్తే రైతులకు కోలుకోలేని దెబ్బ
- ఉరవకొండ నియోజకవర్గంలో 31వేల ఎకరాల్లో మిరప సాగు



మిరప పొలంలో నిల్చున వర్షపునీరు

**ఉరవకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త :** ఇటీవల ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు మిరప రైతులు నట్టేట మునుగుతున్నారు. వర్షపునీరు పంట పొలాల్లో నిలబడి తేమ అధికం కావడంతో వేర్లు కుళ్లిపోతూ ప్రస్తుతం 2 నెలల వయసుగల చెట్లు వాలిపోతున్నాయి. ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, బెలుగుప్ప, కూడేరు మండలాల పరిధిలో బోర్లు, బావులు, కాలువలు, ఇతరత్రా నీటి వసతి కింద 31వేల ఎకరాల్లో ప్రస్తుతం డబ్బీ, బ్యాడిగి తదితర రకాల మిరప పంటను సాగులో ఉంది. రైతులు ఎకరాకు ఇప్పటికే 30 నుంచి 35వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టగా ముఖ్యంగా విడపనకల్లు మండలంలోని జి.మల్లాపురం, పాల్తూరు, ఉండబండ, ఆర్.కొట్టాల, హావళిగి, కరకముక్కల, వేల్పుమడుగు, గడేకల్లు గ్రామల పరిధిలో జీబీసీ కింద వేల ఎకరాల్లో పంట సాగులో ఉంది. పంట ఎదుగుదల ఆశాజనకంగానే ఉండటంతో సంతోష పడుతున్న సమయంలో అకాల భారీ వర్షాలు రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మరో ఒకటి రెండు భారీ వర్షాలు పడితే చెట్లు మొత్తం తేరుకునే వీలు లేకుండా పూర్తిగా కుళ్లిపోతాయని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం చెట్ల వేర్లు కుళ్లిపోయి పూత రాలుతోందని తేమ ఇలాగే ఉంటే విల్ట్ తెగుళు ప్రారంభయ్యే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సొంత భూమి కల్గిన రైతుల పరిస్థితి ఇలా ఉంటే కౌలు రైతుల పరిస్థితికి మరింత దారుణంగా మారుతోంది. ఎకరాకు 40వేల రూపాయలు చొప్పున కౌలుకు తీసుకొని 35వేల రూపాయలు పెట్టుబడి పెట్టామని ఇప్పుడు చూస్తే అధిక వర్షాలు ముంచేస్తున్నాయని వాపోతున్నారు. వరుణదేవుడు శాంతిస్తాడో లేక రైతులను కోలుకోలేకుండా చేస్తాడో వేచి చూడాల్సి ఉంది.



వేర్లు కుళ్లి చెట్ల వాలిపోతున్న మిరప చేను

# మహిళల బ్రమ్మారథమే మరోసారి జగనన్నకు పట్టం

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి స్వాగతం పలుకుతున్న నాయకులు

**యల్లనూరు, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

ఆడపడచుల సంక్షేమమే ధ్యేయంగా వెళుతున్న ముఖ్యమంత్రి జగనన్నకు మరోసారి మహిళలు బ్రహ్మరథం పట్టి ముఖ్యమంత్రిగా పట్టం కడతారని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని గడ్డంవారిపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచు గంగరాజు, రామకృష్ణారెడ్డి, వైకాపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులు, సచివాలయం సిబ్బందితో కలిసి గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అందాయా అర్హులై వుండి అందకపోయిన వారు ఎవరైనా వున్నారా అని ఆరా తీశారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులు ఇలా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా మీరు రావాల్సిన పథకాలు అందాయా అంటూ చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు సాగారు. అలాగే గ్రామంలో నిరి ్మంచిన నూతన సచివాలయంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన పాలన దగ్గర చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించి సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సచివాలయాల ద్వారా ప్రజలకు అన్ని రకాల సేవలు తక్కువ సమయంలోనే తమ ఊరిలోనే పొందవచ్చని ఎమ్మెల్యే తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి, ఇన్‌చార్జ్ ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు, మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ భోగాతి నారాయణరెడ్డి, జెడ్‌పిటిసి భోగాతి ప్రతాప్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కాంట్రాక్టర్లు



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రామకృష్ణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, తిరుమలాపురం సర్పంచు రామాంజులరెడ్డి, ట్రాన్స్‌కో ఎఇ పద్మనాభరెడ్డి, మండల జెఇ నరేందర్, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ సుప్రజరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్‌రెడ్డి

- నిత్యావసరాల ధరల మోతతో ప్రజల విలవిల - బాదుడే బాదుడులో బికె.పార్థసారధి

**పెనుకొండ, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

రాష్ట్రాన్ని అధోగతి పాలు పట్టించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి ధ్వజమెత్తారు. బుధవారం పెనుకొండ నగర పంచాయితీ పరిధజలోని మహాదేవ పల్లి, రాజేశ్వరి కాలనీలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు, నిత్యావసర సరుకుల ధరల మోతపై ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై భారం మోపారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు కడుపు నిండా తినలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కక్షసాదింపు రాజకీయాలని తన పాలనగా చేసుకుని ప్రతిపక్షపార్టీలపైన దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపడమే జగన్ పాలన అని ఆయన విమర్శించారు. జెటాక్స్‌కు భయపడి పరిశ్రమలు పక్క రాష్ట్రాలకు తరలి వెళ్లాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సవిత మునిమడుగు వెంకటరాముడు, మాజీ ఎంపిపి కేశవయ్య, లక్ష్మినారాయణరెడ్డి, మాజీ సర్పంచులు సూర్యనారాయణ, ప్రసాద్ రఘువీరాచౌదరి, మండల పార్టీ కన్వీనర్ సిద్దయ్య, పట్టణ కన్వీనర్ రవిశంకర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు బోయ గాయత్రి, మహిళా నాయకురాలు చంద్రకాంతమ్మ, మాజీ ఎంపిటిసి రమణమ్మ, త్రివేంద్ర బాబుల్‌రెడ్డి, రామలింగ తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంస పాలన

**మొదటి పేజి తరువాయి...** చేస్తునా ్నరన్నారు. చెత్తపై పన్ను విధించిన ఇలాంటి చెత్త ప్రభుత్వాన్ని తామెన్నడూ చూడలేదని పలువురు మహిళలు కాలవకు తెలిపారు. జగన్‌రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల రాష్ట్రం సర్వనాశమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి చందబ్రాబు పాలన కావాలని అందుకోసం తెలుగు దేశం పార్టీని ఆదరించాలని కాలవ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసపు లేని నాగరాజు 7 వార్డు ఇంచార్జ్ డబ్బిడి శివ, వార్డు కమిటీ సభ్యులు మెకానిక్ మల్లి, జిందే సత్తి, అశోక్ మురళీ 7వ వార్డు మాజీ కౌన్సిలర్ డబ్బి నాగరాజు, వెంకటేసులు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు పూజారి తిప్పయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షుడు కడ్డీపూడి మహబూబ్‌బాషా, జిల్లా రైతు ఉపాధ్యక్షులు కోటా వెంకటేసులు, మండల కనీ ్వనర్ కురుబ హనుమంతు, మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ ముదిగల్లు జ్యోతి, జిల్లా బిసి సెల్ కార్యదర్శి భజంత్రీ కృష్ణ, అన్నే బసవరాజు, కేపి దొడ్డి నాగరాజు, పరమేశ్వరి, నాయకులు తిప్పేస్వామి జిల్లా మైనార్టీ సెల్ జీలాన్, ఎస్సీ సెల్ మల్లి, దాసరి సత్తి అశోక్, జానకి రాము తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

- కులాలకు మతాలకు, వర్గాలకు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నారాయణ



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వృద్దురాలితో యోగక్షేమాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**గోరంట్ల, అక్టోబర్ 19 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు ప్రతి సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరవేసే విషయంలో ముందున్నారని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పెనుకొండ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర్ నారాయణ పేర్కొన్నారు. గోరంట్లమేజర్ పంచాయితీ పరిధిలోని బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ నిర్వహిస్తూ ప్రతి ఇంటికీ వెళ్లి అక్కా చెల్లెమ్మలతో ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా మీ సమస్యలు ఏమైనా ఉంటే మాకు తెలపాలని కోరుతూ ప్రతి గడపకు వెళ్లి ప్రతి ఆడ బిడ్డలతో సమస్యలు తెలుసుకుంటూ మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. గుమ్మయ్యగారిపల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలోభాగంగా ఎస్సీ కాలనీలో డ్రైనేజీతోపాటు కరెంటు స్తంభాలు, డ్రైనేజీ సమస్యలు ప్రజలు తెలపగా సత్వరమే పరిష్కరించాలని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలతోపాటు అభివృద్ధి పనులు చేస్తూ ముందుకు సాగుతున్నారని, ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక సర్పంచు కానీ, మాకు కాని తెలపాలని సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇస్తూ గడపగడప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు సరోజా నాగేనాయక్, ఎంపిపి ప్రమీళ మూర్తి, తహశీల్దారు రంగనాయకులు, ఎంపిడిఓ రఘునాథగుప్తా, ఏఇ శ్రీనివాసులు, మహబూబ్‌బాషా, వైస్‌ఎంపిపి నాగభూషణరెడ్డి, రామలక్ష్మమ్మ, మండల అగ్రి అడ్వైజరీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, జడ్పిటి కోఆప్షన్ డా.బాషా, వైశాలి జయశంకర్‌రెడ్డి, ఎంపిటిసి వెంకటేష్, వార్డు సభ్యులు చిట్టా శాంతి తులసికుమార్, రంగారెడ్డి, రమేష్‌కుమార్, ఇదాయతుల్లా, మధన్‌మోహన్‌రెడ్డి, ఇదాయతుల్లా, అథావుల్లా, స్థానిక నాయకులు మల్లికార్జునరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రఘునాథరెడ్డి, మధన్‌మోహన్‌రెడ్డి, ఈశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పంట పొలాల్లో నడుచుకుటూ వెళ్తున్న ఎమ్మెల్యే